
మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
www.manamepaper.com సోమవారం | 15 | జూన్ | 2026 | పేజీలు : 12



## వాతావరణ పరిస్థితులకనుగుణంగా పంటల సాగు చర్యలు చేపట్టాలి

**– రైతులకు వ్యవసాయ శాఖ అధికారి బాబురావు సూచనలు**

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 14(మనం ప్రతినిధి):**
జిల్లా రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఖరీఫ్ సీజన్ వ్యవసాయ పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారి బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో జూన్ 8వ తేదీ నాటికి నైరుతి రుతుపవనాలు పూర్తిగా విస్తరించడంతో రానున్న రోజుల్లో సాధారణం నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. వర్షాధార పంటల సాగుకు అనుకూల పరిస్థితులు నెలకొన్నందున రైతులు పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, జొన్న, కంది, పెసర, మినుము, ఆముదం వంటి పంటల సాగుకు సిద్ధం కావాలని సూచించారు. విత్తనాల ఎంపికలో ధృవీకరించబడిన, నాణ్యమైన విత్తనాలను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. పొలాల్లో అధిక తేమ లేకుండా నీరు నిల్వ కాకుండా కాలువలు ఏర్పాటు చేయాలని, నేలలో తగిన తేమ ఉన్నప్పుడే విత్తనాలు వేయాలని సూచించారు. కృష్ణా జిల్లాలో సాధారణం కంటే తక్కువ, ములుగు జిల్లాలో అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు స్థానిక 8లో..

# జనంలోనే... జనంతోనే...



- జన నాయకా. ... జేజేలు
- ప్రజాపథంలో 65 వసంతాల 'భట్టి' ప్రస్థానం స్ఫూర్తిదాయకం
- నేడు డిప్యూటీ సీఎంకు జన్మదినం
- సేవా కార్యక్రమాలకు కార్యకర్తల సన్నద్ధం

**ఖమ్మం, జూన్ 14(మనం బ్యూరో):**

తెలంగాణ రాజకీయ యవనికపై ప్రజల నాడిని పట్టి చూసి, వారి గుండె చప్పుడును పాలనా విధానాలుగా మలచగల అరుదైన ప్రజా నాయకుడు మల్లు భట్టి విక్రమార్క. కేవలం అధికార పీఠాలకే పరిమితం కాకుండా, నిరంతరం జనం మధ్య నడుస్తూ, జనంతోనే శ్వాసిస్తూ అసాధారణ ప్రజాదరణను సొంతం చేసుకున్నారాయన. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రభుత్వ ప్రధాన విప్, డిప్యూటీ స్పీకర్గా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం సీఎల్పీ నేతగా, ప్రతిపక్ష నాయకుడిగా ఆయన అందించిన సేవలు రాజకీయ శ్రేణులకు దిక్సూచిగా మారాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రిగా అత్యంత కీలక బాధ్యతలు నిర్వహిస్తూ, రాష్ట్ర సమగ్ర పునర్నిర్మాణానికి ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారు. జూన్ 15, 2026 సోమవారం నాడు ఆయన 65వ జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్న శుభ సందర్భాన.. ఆయన బాల్య ప్రస్థానం, సుదీర్ఘ ప్రజా పోరాటాలు, ఆర్థిక క్రమశిక్షణతో కూడిన పరిపాలనా విధానాలపై ప్రత్యేక కథనం.

**కష్టాల కొలిమిలో కాగిన నాయకత్వం**

మల్లు భట్టి విక్రమార్క 1961 జూన్ 15న ఖమ్మం జిల్లా వైరా మండలం పరిధిలోని స్నానాల లక్ష్మీపురం అనే ఒక సాధారణ గ్రామీణ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు మల్లు అఖిలాండ, మల్లు మాణిక్యం. తండ్రి మాణిక్యం వ్యవసాయ వృత్తిని కొనసాగిస్తూనే గ్రామీణ వైద్యుడిగా (ఆయుర్వేదం) పేదలకు ఎనలేని సేవలు అందించేవారు. నాటి సామాజిక–ఆర్థిక అసమానతలు, రవాణా సౌకర్యాల లేమి వంటి కఠిన పరిస్థితులను ఎదుర్కొంటూనే భట్టి విక్రమార్క తన ప్రాథమిక విద్యను పూర్తి చేశారు. పాఠశాలకు వెళ్లేందుకు ప్రతిరోజూ కాలినడకన దాదాపు ఏడు కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వచ్చేది. ఈ బాల్య అనుభవాలు, పల్లెటూరి కష్టాలు ఆయనలో క్షేత్రస్థాయి ప్రజల అవసరాలు మరియు అణగారిన వర్గాల సమస్యలపై లోతైన సానుభూతిని, అవగాహనను నింపాయి. అందుకే భట్టి విక్రమార్క గారికి ప్రజల కష్టాలు కేవలం అధికారుల నివేదికల ద్వారా 'వినిపించేవి' కావు.. స్వయంగా 'అనుభవించినవి.

**కాంగ్రెస్కు జీవం పోసిన చారిత్రక 'పీపుల్స్ మార్చ్'.. ఒక నిశ్శబ్ద విప్లవం**

రాజకీయాల్లో యాత్రలు చేయడం ఒక ఎత్తు.. భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తెలంగాణ రాజకీయ చరిత్రను 2లో..

## ఆట పాటలకిక సెలవు....

**నేటి నుండి పాఠశాలలు పున : ప్రారంభం**
**పూర్తిస్థాయిలో అందని పాఠ్య పుస్తకాలు**

**ఖమ్మం, జూన్ 14(మనం బ్యూరో):** చిన్నారుల ఆటపాటలకు ఇక సెలవు. వేసవి సెలవులు ముగిశాయి. సోమవారం నుండి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. విద్యార్థులు బడిబాట పట్టనున్నారు. అయితే విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందచేస్తామన్న ప్రభుత్వ మాటలు అమలు కాలేదు.

ఖమ్మం జిల్లాలో 4,940 మంది మాత్రమే పనిచేస్తున్నారు. 250కిపైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటి భర్తీ కాకుండానే విద్యా సంవత్సరం ప్రారంభమవుతోంది. అలాగే చాలా పాఠశాలల్లో సమస్యలు పేరుకుపోయాయి. వీటిని పరిష్కరించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు కనిపించడం లేదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలకు ఇంకా భవనాల కొరత వేధిస్తోంది.



దీంతో పాటు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పూర్తి స్థాయిలో అందలేదు. యూనిఫామ్‌దీ అదే పరిస్థితి. మొత్తానికి సమస్యలతోనే ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభమవుతోంది.

## సమస్యల 'స్వాగతం'?

- నేటి నుండి ప్రారంభం కానున్న బడులు
- అన్ని పాఠశాలలలోనూ సమస్యలే
- పూరి గుడిసెలు, రేకుల షెడ్లలో చదువులు
- పూర్తికాని వంట గదులు..ఆరు బయటే వంటలు
- వేధిస్తున్న మరుగుదొడ్లు, తాగునీటి సమస్య
- ఉపాధ్యాయుల కొరతను అధిగమించేదెలా ?
- ఈ ఏడాదీ తప్పవా... ఈ తిప్పలు ?

వివరాలు 10లో..



















# జనంలోనే...జనంతోనే..

(మొదటి పేజీ తరువాయి)

మలుపు తిప్పిన ఒక మైలురాయి. 2019లో కాంగ్రెస్ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న వేళ, అధిష్టానం ఆదేశంతో సీఎల్పీ నేతగా భట్టి బాధ్యతలు చేపట్టి, అసెంబ్లీలో నాటి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై గర్జించారు. ఆ గర్జనే క్షేత్రస్థాయిలో 'పీపుల్స్ మార్చ్' పాదయాత్రగా రూపాంతరం చెందింది.

2023 మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా పిప్రి గ్రామంలో ప్రారంభమైన ఈ సుదీర్ఘ పాదయాత్ర 109 రోజుల పాటు, 36 నియోజకవర్గాల్లోని 600 పైగా గ్రామాలను తాకుతూ 1,365 కిలోమీటర్ల మేర సాగింది. ఎండను, వానను లెక్కచేయక సాగిన ఈ యాత్రలో నాటి ధరణి పోర్టల్ లోపాలు, కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలు, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల దగాను ప్రజల తరపున నిలబడి ఎండగట్టారు. దేవరకొండ సమీపంలో 1,000 కిలోమీటర్ల మైలురాయి దాటినందుకు గుర్తుగా ప్రత్యేక స్థూపాన్ని ఆవిష్కరించారు. జూలై 2, 2023న ఖమ్మంలో రాహుల్ గాంధీ సమక్షంలో ముగిసిన ఈ యాత్రే, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి బలమైన పునాది వేసింది.

**అధికార హోదాను దాటిన మానవత్వం.. గంగూబాయి, లక్ష్మీబాయిలపై ఆదరణ**

భట్టి విక్రమార్క రాజకీయ ప్రస్థానం అంతా మానవీయ కోణంతో కూడుకున్నది. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఆదిలాబాద్ జిల్లా దేవగూడ గ్రామంలో గంగూబాయి, లక్ష్మీబాయి అనే ఇద్దరు సామాన్య ఆదివాసీ మహిళలు ఆయనకు ఆతిథ్యమిచ్చి, ఆత్మీయంగా చద్ది అన్నం పెట్టారు. సహజంగా నాయకులు ఎన్నికల తర్వాత ఇవన్నీ మర్చిపోతుంటారు. కానీ, భట్టి విక్రమార్క తాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా అత్యున్నత బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా ఆ పేద మహిళలను మరువలేదు. తన కుమారుడి వివాహ వేడుకకు వారిని ప్రత్యేకంగా హైదరాబాద్కు రప్పించి, సముచితంగా గౌరవించి తన అపూర్వమైన మానవీయ కోణాన్ని చాటుకున్నారు. అధికార హోదాలు మారినా ఆత్మీయత మారదని నిరూపించిన అరుదైన ప్రజా నాయకుడు ఆయన.

**నిద్రలేని రాత్రులు– ఆర్థిక క్రమశిక్షణ**

ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన భట్టి విక్రమార్క ముందున్నది పూలపాన్పు కాదు.. ముళ్ల బాట. గత పాలనలోని అస్తవ్యస్తమైన ఖజానా స్థితిని ఏమాత్రం దాచకుండా, పూర్తి పారదర్శకతతో రాష్ట్ర ప్రజల ముందు ఆర్థిక శ్వేతపత్రం రూపంలో ఉంచడం ఆయన నిఖ్ఖాన నిజాయితీకి నిదర్శనం. రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి ప్రగతి వైపు నడిపించేందుకు, ఈ 30 నెలల స్వల్ప కాలంలో తెలంగాణ భవిష్యత్తు కోసం ఆయన వందల రోజుల పాటు నిద్రలేని రాత్రులు గడిపారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు నెల మధ్యలో కూడా జీతాలు రాని దుస్థితి ఉండేది. కానీ భట్టి ఆర్థిక క్రమశిక్షణ, నిరంతర పర్యవేక్షణ వల్ల నేడు తెలంగాణలో నెల తిరిగేసరికి... ఒకటో తారీఖునే ప్రభుత్వ ఉద్యోగుల ఖాతాల్లో జీతాలు పడుతున్నాయి. ఈ ఒక్క మార్పు చాలు ఆయన పాలనా దక్షతకు నిలువెత్తు సాక్ష్యం.

**రేవంత్, భట్టి జోడెడ్ల పాలన – 2047 నాటికి గ్లోబల్ ఎకానమీగా తెలంగాణ**

నేడు తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి ప్రధాన కారణం.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అద్భుత సమన్వయం. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న 'జోడెద్దులు'గా వీరిద్దరూ అహర్నిశలు శ్రమిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు, ఆశయాలకు ఆర్థిక మంత్రిగా భట్టి విక్రమార్క తనదైన మేధోమథనంతో బలమైన ఆర్థిక చేదోడును అందిస్తున్నారు. వీరిద్దరి కాంబినేషన్లో రాబోయే 2047 నాటికి తెలంగాణను త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మార్చడమే లక్ష్యంగా సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సుదీర్ఘ, ప్రతిష్టాత్మక లక్ష్యానికి కావలసిన పక్కా వ్యూహాత్మక ప్రణాళికల రూపకల్పనలో భట్టి విక్రమార్క అత్యంత కీలక భూమిక పోషిస్తున్నారు.

**సమగ్ర ప్రగతి.. మహిళా సాధికారతకు 'హరిత శక్తి' ఊతం**

ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గ అభివృద్ధి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలువుతున్న ప్రజా రంజక పాలన వరకు భట్టి ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది. పేదవాడి సొంతింటి కలను నిజం చేసే ఇందిరమ్మ ఇళ్లు, అన్నదాతల కళ్లలో ఆనందం చూసే రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహిళల ఆత్మగౌరవాన్ని పెంచిన ఉచిత బస్సు ప్రయాణం, సింగరేణి కార్మిక కుటుంబాల జీవన ప్రమాణాల పెంపు.. ఇలా ప్రతి పథకంలోనూ ఆయన సమతుల్యత స్పష్టంగా గోచరిస్తుంది. ముఖ్యంగా ఇంధన శాఖా మంత్రిగా భట్టి ఆలోచనల నుంచి పుట్టిన సోలార్ ప్రాజెక్టులు కేవలం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు కావు.. అవి మహిళా సాధికారతకు సరికొత్త చిరునామాలు. స్వయం సహాయక మహిళా సంఘాల ఆధ్వర్యంలో నడుస్తున్న సోలార్ ప్లాంట్లు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ స్వరూపాన్నే మార్చేస్తున్నాయి. ఒకప్పుడు ఉపాధి కోసం ఎదురుచూసిన చేతులే.. నేడు 'హరిత శక్తి'ని ఉత్పత్తి చేస్తూ ఆర్థిక స్వేచ్ఛను, ఆత్మవిశ్వాసాన్ని అనుభవిస్తుండటం ఒక విప్లవాత్మక మార్పు.

తెలంగాణలో పేదవాడికి పెద్దపీట వేసే ఆదర్శవంతమైన 'ఇందిరమ్మ రాజ్యం' స్థాపించడమే పరమ లక్ష్యంగా భట్టి విక్రమార్క అడుగులు వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి, త్యాగ నిరతికి నిలువెత్తు రూపం సోనియా గాంధీ దిశానిర్దేశం, దేశవ్యాప్తంగా జనం కోసం నడుస్తున్న నిరంతర జననేత రాహుల్ గాంధీ అడుగుజాడల్లో..పయనిస్తూ ఆయన తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన బాటలు వేస్తున్నారు. పాలన అంటే అధికార ప్రదర్శన కాదు.. బాధ్యతాయుతమైన సేవ అని నిరూపించిన అరుదైన వ్యక్తిత్వం ఆయనది. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి జోడెద్దులా రాష్ట్రాన్ని నడిపిస్తూ, జనం నడుమ నడుస్తూ, వారి కన్నీళ్లను తుడిచే భట్టి విక్రమార్కగా నేడు తెలంగాణ ఉజ్వల భవిష్యత్తుకు ఒక నమ్మకమైన భరోసాగా, ధీశాలిగా నిలిచారు. ఈ 65వ జన్మదినోత్సవ శుభ సందర్భాన జననాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు

# మృగశిర పలకరింత.. మురిసిన రైతన్న..

## కోటి ఆశల 'ఏరువాక'



**తిరుమలాయపాలెం జూన్ 14 (మనం న్యూస్)** పల్లె మేల్కొంది. నాగలి కదిలింది. మృగశిర కార్తె రెండో పాదంలో కురిసిన తొలకరి చినుకులు నేలను తాకగానే, తిరుమలాయపాలెం పరిసర ప్రాంతాల్లో సరికొత్త ఆశల పచ్చదనం చిగురించింది. ఎండల తీవ్రతతో అల్లాడిన నేలతల్లి, తొలి వర్షపు జల్లులతో పులకించిపోయింది. అంతే.. తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా రైతాంగం ఒక్కసారిగా పొలాల బాట పట్టింది. ఎటు చూసినా ట్రాక్టర్ల దురదృష్ట శబ్దాలు, ఎద్దుల మెడలోని గంటల సవ్వడులు, విత్తనాలు చల్లే చేతుల సందడితో పల్లెలు సరికొత్త రూపును సంతరించుకున్నాయి.

**భూమాత ఒడిలో.. 'ఏరువాక' పండుగ**

రైతుకు ఏరువాక అనేది కేవలం ఒక వ్యవసాయ పని మాత్రమే కాదు; అది ప్రకృతితో ముడిపడిన ఒక సెంటిమెంట్, ఒక పండుగ. తొలి వర్షం పడగానే నాగలి పట్టి భూమిని దున్నడం, విత్తనాన్ని నేల తల్లికి అప్పగించడం తరతరాలుగా వస్తున్న ఆనవాయితీ. గ్రామాల్లో తెల్లవారుజామునే లేచిన రైతులు తమ ఎడ్లను, నాగళ్లను అందంగా అలంకరించి, భూమాతకు ప్రత్యేక పూజలు చేశారు. "ఈ ఏడాదైనా కాలం కలిసిరావాలి.. గంపెడు గింజలు చేతికి రావాలి" అంటూ దేవుడికి మొక్కి తొలి దుక్కిని ప్రారంభించారు.

**పత్తి, సాగుకే మొగ్గు**

ప్రస్తుతం కురిసిన వర్షాలకు భూమి పదునుగా మారడంతో తిరుమలాయపాలెం మండలంలోని రైతులు పత్తి, పంట సాగుకు భూములను వేగంగా సిద్ధం చేస్తున్నారు. పదును చూసుకుని కొంతమంది రైతులు ఇప్పటికే విత్తనాలు నాటడం పూర్తి చేయగా, మరికొందరు రైతులు నేలలోని తేమను బట్టి మరిన్ని వర్షాల కోసం ఆకాశం వైపు చూస్తున్నారు. నారుమళ్లు పోసేందుకు వరి రైతులు కూడా సిద్ధమవుతున్నారు.

**ఆందోళనల నీడలో.. చెదరని ఆశ**

గత కొన్ని ఏళ్లుగా వాతావరణ మార్పులు రైతాంగాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. సకాలంలో వర్షాలు పడకపోవడం, పడినా అతివృష్టి లేదా అనావృష్టి కావడం వల్ల గత సీజన్లలో పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొంది. ఆ నష్టాలు, అప్పుల భారాలు గుండెల్లో ఉన్నప్పటికీ.. వాటన్నింటినీ మర్చిపోయి, సరికొత్త నమ్మకంతో రైతు మళ్లీ విత్తనాన్ని చేతబట్టాడు. ప్రకృతి ఈసారైనా తమను కరుణించకపోతుందా అనే ఆశే వారిని ముందుకు నడిపిస్తోంది.

**ఆకాశమే వారి ఆశల వేదిక**

వ్యవసాయమే ఊపిరిగా బతుకుతున్న పాలేరు ప్రాంత రైతుల ఆశలన్నీ ఇప్పుడు ఆకాశంపైనే ఉన్నాయి. ఈ ఖరీఫ్ సీజన్ అయినా తమ జీవితాల్లో వెలుగులు నింపుతుందని వారు నమ్ముతున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు చేతికొస్తేనే తమ ఇళ్లల్లో పండుగ వాతావరణం ఉంటుందని స్థానిక రైతులు చెబుతున్నారు. "ఏరువాక వచ్చింది.. రైతు గుండెల్లో కొత్త ఆశలు రేపింది" అన్నట్లుగా సాగు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

# తెట్టెలపాడు.. గోపాలపురం ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ వివాదం



**తిరుమలాయపాలెం జూన్ 14 న్యూస్.** తిరుమలాయపాలెం మండలం తెట్టెలపాడు -- గోపాలపురం మధ్య ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ పనులు వివాదాస్పదంగా మారాయి. రోడ్డు విస్తరణలో అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని అదే గ్రామానికి చెందిన చిర్ర నాగయ్య తండ్రి పేరు గురువయ్య బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం సర్వేనెంబర్ 126 /ఆ /3లో 30 కుంటల భూమి, సర్వే నెంబర్ 136/ ఈ1/1లో 20 కుంటల భూమి కలదు. గతంలో కూడా ఇదే వ్యవసాయ భూమిలో నుండి మేము 25 ఫీట్లుతెట్టెల పాడు నుండి గోపాలపురం వెళ్ళు అప్పుడు కూడా మాది కొంత భూమి రోడ్డు కింద పోయిందని. మరలా ఇప్పుడు రోడ్డు ఎక్స్టెన్షన్ చేస్తూ భూమిని జరిపే ప్రయత్నం చేస్తున్నారని. ఇరువైపుల ఉన్న భూములను సమానంగా తీస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదని. కానీ ప్రభుత్వ అధికారులు అరణ్య అధికారులు మాత్రం ఏకపక్షంగా మా భూమిలో ఒక్క పైపు వైపు మాత్రమే రోడ్డుని ఎక్స్టెన్షన్ చేస్తున్నారని మాకు ఉన్నది ఆ ఎకరం 10 గుంటల భూమిని అది కూడా రోడ్డుకిస్తే మాకు జీవనాధారం కోల్పోతామని తమ ఆవేదనను వెల్లబుచ్చినారు. రోడ్డు సెంటర్ నుంచి ఇరువైపులా సమానంగా భూమి తీసుకోవాల్సి ఉండగా, ఒకవైపు రైతుల భూములను మాత్రమే తొలగించే ప్రయత్నం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో అభ్యంతరం వ్యక్తం చేస్తే అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని రైతు చిర్రా నాగయ్యఆరోపించారు. ప్రజా ప్రయోజనాల కోసం చేపట్టే అభివృద్ధి పనులకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే ఒకవైపు రైతులకే నష్టం కలిగే విధంగా భూములను స్వాధీనం చేసుకోవడం అన్యాయమని బాధిత రైతులు అంటున్నారు. అందరికీ సమాన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ప్రధానాంశాలుతెట్టెలపాడు -- గోపాలపురం ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణపై వివాదం.ఒకవైపు రైతుల భూములనే తొలగిస్తున్నారని ఆరోపణ.అభ్యంతరం చెప్పిన రైతులను అధికారులు బెదిరిస్తున్నారని వాదన.అభివృద్ధి పనులకు వ్యతిరేకం కాదని, సమాన న్యాయం కావాలని రైతుల డిమాండ్. సమస్యపై అధికారులు స్పందించి న్యాయం చేయాలని బాధిత రైతుల విజ్ఞప్తి. "రోడ్డు విస్తరణకు మేము అడ్డంకి కాదు.. కానీ మా భూమినే తీసుకుని రోడ్డు వేయడం అన్యాయం. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి మాకు న్యాయం చేయాలి" అని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై ఆర్ అండ్ బి డి ఈ భగవాన్ ను వివరణ కోసం చరవాణి సంప్రదించగా అందుబాటులోకి రాలేదు

# పల్లెలు, బస్తీలు విద్యా కేంద్రాలుగా వికసించాలి

## వంగూరి ఆనందరావు మాదిగ



**నేలకొండపల్లి జూన్ 14 (మనం న్యూస్):** మాదిగ మాదిగ ఉపకులాల పల్లెలు విద్యా కేంద్రాలుగా వికసించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకు మాదిగ, మాదిగ ఉపకులాల విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు వారి చదువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఆసన్నమైందని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ స్పష్టం చేసినారు. నేడు నేలకొండపల్లి మండల పరిధిలోని గువ్వల గూడెం గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు గో టు విలేజ్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మాదిగ విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో చదువులపై అవగాహన చైతన్య సదస్సును గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ చైతన్య సదస్సులో ఆనందరావు మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి ల అధినేత సామాజిక ఉద్యమాల రథసారథి మహాజన నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అమలు కోసం భారతదేశ వ్యాప్తంగా మూడు దశాబ్దాలు పైబడి ఈ దేశంలో రాష్ట్రంలో అనేక పోరాటాలు నిర్బంధాలను ఎదుర్కొని ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతను సాధించుకోవడం జరిగింది. ఆ సాధించుకున్న వర్గీకరణ పలాలను మాదిగ, మాదిగ ఉప కులాల విద్యార్థిని విద్యార్థులు అందుకోవాలి. అంటే అందుకు చదువు ఒక్కటే మార్గమని అది కేవలం చదువుతోనే సాధ్యమవుతుందని ఆనందరావు మాదిగ స్పష్టం చేసినారు. గ్రామంలో విద్య అవగాహన పై జరిగిన ఈ సదస్సులో వంగూరి పెద్ద బంగారు మాదిగ, వంగూరి మహేష్ రావు మాదిగ, కొలకపొంగ వీరబాబు, కొత్తపల్లి ఏసు మాదిగ, సిద్దుల వీరభద్రం, మాతంగి శ్రీను మాదిగ, మాతంగి వెంకటేశ్వర్లు, కోలిక పొంగు సుందరయ్య,బుచ్చమ్మ, ఉమేష్, ప్రవీణ్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పాలేరు

కూసుమంచి - నేలకొండపల్లి- ఖమ్మం రూరల్ - తిరుమలాయపాలెం

# గిరిజన మహిళపై దాడి చేసిన వ్యక్తులను శిక్షించాలి: మాస్ లైన్ డిమాండ్



**తిరుమలాయపాలెం జూన్ 14 (మనం న్యూస్)** వారం రోజుల క్రితం తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామానికి చెందిన పేరం రత్తమ్మ అనే గిరిజన (ఎరుకలి) మహిళను ఏ కారణం లేకుండా దాడి చేసి కుడి చేయి విరగ్గొట్టిన బోళ్ల సంధ్య, గణేష్, లలిత, లక్ష్మయ్య, కిరణ్, ఫుల్ గుజ్జు సుమంత్, భద్రమ్మలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు. గుండమల రామయ్య. పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య. ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధిత పేరం రత్తమ్మని పరామర్శించి ఖండించినారు. ఆమెకి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లతో మాట్లాడి ఆమెపై దాడి చేసిన పై వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని గిరిజన మహిళలకు భద్రత కల్పించాల్సిందిగా కోరారు. రత్తమ్మ భర్త హరినాథ్ సిపిఐ ఎంఎల్ (ప్రజాపంద) ఏర్పాటు చేయడంలో బీరోలు గ్రామంలో ఆనాటి నాయకులు దారమళ్ళ ముత్తయ్య, పేరం దశరథ, కోదండం. పట్టాభి. అమరులు పూసలి నారాయణ, సోమనబోయిన సోమయ్య లతో కలిసి దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన కుటుంబంపై అకారణంగా దాడి చేయటానికి సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ తీవ్రంగా ఖండిస్తూ ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని వారు అన్నారు.

# నిస్వార్థమైన సేవకు నిదర్శనం

## రక్తదానం చేసిన ఆర్మీ రవి




**తిరుమలాయపాలెం జూన్ 14 (మనం న్యూస్)** ప్రపంచ రక్తదాతల దినోత్సవం రోజునే జన్మించిన ఈ ప్రజా నాయకుడు, తన జన్మదిన సందర్భంగా 60వ సారీ రక్తదానంతో సత్తుపల్లికి చెందిన తలసేమియా బాధిత బాలుడికి జీవితాన్ని బహుమతిగా ఇచ్చాడు. ఒకప్పుడు దేశ సరిహద్దులో సేవ. ఇప్పుడు పల్లె ప్రజల గుండె చప్పుడులో సేవ. మాజీ సైనికుడి నుంచి నేటి ప్రజా సేవకుడి వరకు ఆయన ప్రయాణం ఒక నిబద్ధతకు నిదర్శనం. 2024లో అత్యధిక రక్తదానాలకు గాను తెలంగాణ గవర్నర్ చేత సత్కారం పొందిన ఈ కందాళ ఉపేందర్ రెడ్డి వీరాభిమాని మాట ఒక్కటే: ప్రాణం అంతా రక్తంలోనే ఉంది. రక్తదానం చేయండి. ప్రాణదాతలు అవ్వండి. ఆర్మీ రవి తన రక్తం తీసి బాలుడు చేతిలో రక్తం ప్యాకెట్ ఇవ్వడం జరిగింది

# వార్డు మెంబర్ జాల ఉమేష్ ఆధ్వర్యంలో పాపాయిగూడ గ్రామంలో విద్యుత్కు అంతరాయం లేకుండా చెట్లు నరికివేత..



**తిరుమలాయపాలెం జూన్ 14 (మనం న్యూస్)** తిరుమలాయపాలెం మండలం పాపాయిగూడెం గ్రామంలో విద్యుత్ తీగల కు నిత్యం అంతరాయం కలిగిస్తూ రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి చెట్లను విద్యుత్ శాఖ సూచనలతో ఆదివారం పిండిప్రోలు గ్రామపంచాయతీ శివారు పాపాయిగూడెం గ్రామం లో వార్డు సభ్యులు జాల ఉమేష్ గ్రామము లో కరెంటు తీగలకు అడ్డుగా ఉన్నటువంటి చెట్లను తొలగించడం జరిగింది. కరెంటు తీగలకు గత సంవత్సర కాలంగా గ్రామంలో పలుసార్లు గ్రహించినచాలా ఉమేష్ వీటిని ఇట్లానే వదిలేస్తే సమస్య వర్షాకాలంలో తీవ్రవం అవుతుందని గ్రహించి ఈరోజు గ్రామంలో చెట్లను నరికి వేయడం జరిగింది.నిరంతర విద్యుత్ సరఫరా కోసం ఇప్పుడు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాల ఉమేష్ కు విద్యుత్ శాఖ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపినారు విద్యుత్ శాఖ వారు ఈ కార్యక్రమంలో జాల ఉమేష్ తో పాటు గ్రామం లోని యువకులు పలువురు పాల్గొన్నారు

మనం



# వైరా

వైరా - కారేపల్లి - కొణిజర్ల - ఏన్కూరు - జూలూరుపాడు

## గోపవరం గ్రామంలో చేతిపంపు ప్రారంభం



**కొణిజర్ల, జూన్ 14 (మనం న్యూస్)** గోపవరం గ్రామంలో నూతన చేతిపంపును ఆదివారం ప్రారంభించారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురామరెడ్డి సహకారంతో ఎంపీ లాడ్స్ నిధుల నుంచి ఈ చేతిపంపును ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.గ్రామంలోని శ్రీరామ దేవాలయం వెనుక ఉన్న కాలనీ ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించడంతో పాటు ఇతర అవసరాలకు నీటి సౌకర్యం కల్పించేందుకు ఈ బోరును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎంపీ రఘురామరెడ్డి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ కన్వీనర్, ఎస్సీ సెల్ పార్లమెంట్ ఇన్‌చార్జి దర్శి చెన్నారావు, గ్రామ సర్పంచ్ అబ్బూరి నరహరి, గ్రామ పెద్దలు, కాలనీ వాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఎరువులు ఇత్తనాలు రైతులకు సబ్సిడీపై అందించాలి

### ఏఐకెఎమ్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి డిమాండ్

**కూసుమంచి, జూన్ 14 (మనం న్యూస్) :** పాలేరు గ్రామం చాపల అప్పయ్య నగర్ లో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ కూసుమంచి మండల మహాసభ మాతంగి రామ స్వామి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. మాతంగి రామస్వామి జెండా ఆవిష్కరించి. అమరులకు రెండు నిమిషాలు మౌనం పాటించటం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతుకుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు స్వామినాథన్ సిఫారసు ౩2 ప్లస్ 50 ప్రాతిపదికన మద్దతు దర ఇచ్చి రైతులను 2022 కల్లా ధనిక రైతులను చేస్తానని చెప్పిన మాటలు పచ్చి మోసం అని తేలిపోయింది అన్నారు, రైతులను ముంచేటువంటి మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి 750 మంది రైతులను బలి తీసుకుందన్నారు. హిందూ ఫాసిజం ఒకపక్క. కార్పొరేట్ అనుకూల విధానాలతో డబల్ ఇంజన్ సర్కారు ముందుకు పోతుందని విమర్శించారు. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ పూర్తిగా తగ్గించి వాటి ధరను విపరీతంగా పెంచిందన్నారు. రైతులకు సరిపడా యూరియా ఇవ్వకుండా కేంద్రం నాటకాలు ఆడుతుందని మండిపడ్డారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు అయిపోయిన తర్వాత యుద్ధం పేరు చెప్పి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను నిత్యవసర వస్తువుల రేట్లు పెంచడం మూలంగా సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్రం నిరుద్యోగుల కోసం నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం అత్యంత బాధాకరం. బిజెపి పాలనలో కార్పొరేట్లు బలపడి దేశాన్ని శాసించి స్థాయిలో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో రుణమాఫీ కానీ రైతులు లక్షలాదిగా ఉన్నారని వారి రుణాలను వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పండిన పంటలు నెలలకొద్దీ మార్కెట్లో కాపలా కావల్సిన పరిస్థితి ఉందన్నారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యవర్గాన్ని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ కూసుమంచి సబ్ డివిజన్ కార్యదర్శి ఐ వెంకన్న ప్రతిపాదించగా. ఏ ఐ కె ఎమ్ ఎస్ రాష్ట్ర నాయకులు ఏం గిరి వారితో ప్రతిజ్ఞ చేయించారు. సభను ఉద్దేశించి ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు ఎం రాజేంద్రప్రసాద్. కే సురేష్ మాట్లాడటం జరిగింది. నూతన కమిటీ. అధ్యక్షులు మాతంగి రామస్వామి కార్యదర్శి చెరుకుపల్లి వీరయ్య సహయ కార్యదర్శి చాపల సత్యనారాయణ ఉపాధ్యక్షులు నిమ్మల వెంకన్న సభ్యులు బత్తుల వీరన్న నోముల రంగారావు పోటు లక్ష్మయ్య బుర్ర సైదులు దాట్ల వీరస్వామి రెడ్డిబోయిన సంజీవరావు ఈ కార్యక్రమంలో శీలం సుదర్శన్. గోపి రవి. కనకం గోపయ్య. కాంపాటి మధు. లింగ. చాపల రామయ్య. మదికుంట్ల సత్యం. చాపల కృష్ణయ్య. పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు కే కల్పన. మున్నా సుశీల. నాగమణి. హైమా ఉమా ఉప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.




# అన్నలా అండగా నిలిచిన టోనీ!

### పేదింటి విద్యా కుసుమానికి పెద్దన్నలా ప్రోత్సహించిన సింగరేణి సర్పంచ్

### పది ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినికి 10 వేలు తక్షణ సాయం అందజేత



**కారేపల్లి, జూన్ 14 (మనం న్యూస్) :** సింగరేణి మండల పరిధిలోని కోమట్లగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్ లో చదువుకుని పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 548 మార్కులు సాధించి నిరుపేద విద్యార్థిని మమత సత్తా చాటింది.ఈ సందర్భంగా కారేపల్లిలోని మోడల్ స్కూల్ లో ఆదివారం ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభకు పురస్కారం అనే కార్యక్రమాన్ని నిర్వహించి పలువురు విద్యార్థులను సంస్థ ప్రతినిధులు అభినందించారు.సింగరేణి యువ సర్పంచ్ మేదరి వీరప్రతాప్ టోనీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా టాపర్ మమత మాట్లాడుతూ తాను చదువుకున్న విధానం,తన తండ్రి శ్రీనివాస్ పడ్డ కష్టం,కుటుంబ ఆర్థిక పరిస్థితులను వివరిస్తూ భావోద్వేగానికి లోనైంది.ఈ క్రమంలో తన పరిస్థితుల పట్ల ఎంతగానో చలించిపోయిన సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ టోనీ తక్షణ సాయంగా 10 వేల రూపాయలను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ టోనీ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డుకాదని,లక్ష్యం కోసం కష్టపడి చదవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను సన్మానించారు.చదువులో ప్రతిభ చూపే పిల్లలకు తానెప్పుడూ అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి,ఫౌండేషన్ ప్రతినిధులు భూక్య కర్ణ,ముత్తబోయిన శ్రీనివాస్ దస్తగిరి,వీరస్వామి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# టీజీఎంఆర్ఎస్‌లో డీఎండబ్ల్యూఓ తనిఖీ



**ఖమ్మం, జూన్ 14 (మనం న్యూస్)** ఖమ్మం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి (డీఎండబ్ల్యూఓ) ఎం.డి. ముజాహిద్ ఆదివారం టీజీఎంఆర్ఎస్ ఒ జూనియర్ కళాశాల ఖమ్మం బాలుర విభాగం-1ను సందర్శించి తనిఖీ నిర్వహించారు. సోమవారం పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్లను ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా భవనంలో కొనసాగుతున్న మరమ్మతు పనులను పరిశీలించిన డీఎండబ్ల్యూఓ, పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. భవన యజమాని పులిపాటి ప్రసాద్‌తో మాట్లాడి మిగిలిన పనులను విద్యార్థుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. దీనికి భవన యజమాని సానుకూలంగా స్పందించారు.అనంతరం పాఠశాల, జూనియర్ కళాశాల భవనంలోని వివిధ విభాగాలను సందర్శించిన ఆయన, పాఠశాల రీఓపెనింగ్‌కు సంబంధించి అవసరమైన సూచనలు, ఆదేశాలను ప్రిన్సిపల్ మరియు సిబ్బందికి అందజేశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ రెసిడెన్షియల్ రీజినల్ లెవెల్ కోఆర్డినేటర్ ఎం.జే. అరుణ కుమారి, విజిలెన్స్ అధికారులు ఎం.డి. రవూఫ్, కే. సీతారాములు, ప్రిన్సిపల్ ఎల్. జితేష్ షాహిల్, వార్డెన్ ఎం.డి. యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కొణిజర్లలో కోటి విలువైన గంజాయి పట్టివేత

### ఐదుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు రెండు వాహనాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం





**కొణిజర్ల,జూన్ 14 (మనం న్యూస్):** ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలంలో పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీల్లో భారీగా ఎండు గంజాయి పట్టుబడింది. కొణిజర్ల ఎస్సై తన సిబ్బందితో కలిసి శనివారం హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలోని సత్యసాయి ఫౌండ్రీ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వెళు _న్న మారుతి డిజైర్ కారు ౫ా 17 ఖ 1941అలాగే బొలెరో వాహనం ఎ+ 17 ఎ 1992లను ఆపి తనిఖీ చేశారు.తనిఖీల్లో బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 201.45 కిలోల ఎండు గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.1,00,50,000 ఉంటుందని పోలీసులు తెలిపారు.ఈ కేసులో అమూల్ నానోబా గోరే, వసంత జాధవ్, లక్ష్మణ్ నాగనాథ్ కరే, షేక్ అన్సర్, షేక్ రహ్మత్ అనే ఐదుగురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 7 సెల్‌ఫోన్లు, రూ.2,800 నగదు, మారుతి డిజైర్ కారు, బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. గంజాయి సరఫరాదారులు, రిసీవర్లు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్‌గా వీరంశెట్టి సీతారాములు

### రూరల్ మండల అధ్యక్షుడి గా శీలం చంద్రశేఖర్ రెడ్డి





**వైరా జూన్ 14 (మనం న్యూస్):** వైరా కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గా వైరా మున్సిపాలిటీ ఒకటో వార్డు కాంగ్రెస్ నాయకులైన వీర శెట్టి సీతారాములను అలాగే వైరా రూరల్ అధ్యక్షుడిగా నారపునేనిపల్లి చెందిన సర్పంచ్ శీలం చంద్రశేఖర్ రెడ్డిని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడ్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ ప్రకటించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని మండలంలోని రూరల్, టౌన్ నాయకులను కలుపుకొని పార్టీని పెంపొందించడానికి కృషి చేస్తామని వారన్నారు. అలాగే ఈ పదవులు రావటానికి కృషి చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అలాగే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ స్థానిక జిల్లా నాయకులకు, మండల నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం.



# మధిర

మధిర - ఎర్రుపాలెం - బోనకల్- చింతకాని - ముదిగొండ

# సర్ వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ సమావేశం

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న చైతన్య యాదవ్ ,రాయల నాగేశ్వరరావు, నూతి సత్యనారాయణ



**మధిర, జూన్ 14(మనం న్యూస్)** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వ్యతిరేకిస్తూ ఆదివారం మధిర రెడ్డి గార్డెన్ కళ్యాణ మండపంలో మధిర పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు పారుపల్లి విజయకుమార్ అధ్యక్షతన మధిర నియోజకవర్గం స్థాయిలో నిర్వహించిన సమావేశంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థల చైర్మన్ రాయల నరసింహారావు, టిపిసిసి జనరల్ సెక్రెటరీ నవీన్ యాదవ్, సుడా చైర్మన్ వాళ్ల దుర్గాప్రసాద్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ల జాబితా సమగ్ర సవరణ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అవగాహన కలిగి ఉండాలి,బిఎల్వోలు నెలరోజులు గ్రామాల్లో ప్రతి ఒక్క ఇంటికి ఓటులకు సంబంధించిన సవరణ కోసం వస్తారు వారితో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామ సర్పంచ్ ఉండాలి,కాంగ్రెస్ పార్టీ కి అనుకూలంగా ఉన్న ఓట్లనే తొలగించేందుకు బిజెపి ఈ విధమైన కుట్రలకు పాల్పడుతుందిబిజెపి పార్టీని వ్యతిరేకించే వారి ఓట్లను తొలగించడమే సర్. దీనిని కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా వ్యతిరేకిస్తుంది అని నవీన్ యాదవ్ అన్నారు.

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. దీనిపై బిఎల్ఎ లు అప్రమత్తంగా ఉండాలన్నారు రాజకీయ ప్రయోజనాల కోసం బిజెపి ప్రభుత్వం ఓటర్ల జాబితాలో మార్పులు చేయాలనే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని రాయల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కుట్ర ఓటు చోరీ సీటు చోరీ అనే కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా అక్రమమైన చర్యలకు పాల్పడుతుంది. మీనాక్షి నటరాజ్ విషయంలో జరిగిన సంఘటనే ఈ చర్యలు ఉదాహరణ అని అన్నారు.మధిర మండల స్థాయిలో సర్ పై ప్రజలకు అవగాహన కలిగించాల్సిన బాధ్యత మండల పార్టీ అధ్యక్షులకు ఉంటుంది,పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పార్టీ నాయకులు పనిచేయాలి.. లేనిపక్షంలో వారిపై డిప్యూటీ సీఎంకు ఫిర్యాదుతోపాటు పార్టీ పరమైన చర్యలు ఉంటాయి అని ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, మధిర మున్సిపల్ వైస్ చైర్మన్ కోన దాని కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ బాధ్యులు, మిరియాల రమణ గుప్తా, కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు, ఏం సి వైస్ చైర్మన్ ఆయిలూరి సత్యనారాయణ రెడ్డి,నవీన్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, రైతు సంఘం నాయకులు దుంప వెంకటేశ్వర రెడ్డి,వేమి రెడ్డి సుధాకర్ రెడ్డి, అంబటి వెంకటేశ్వర్లు, మధిర నియోజకవర్గంలో గల బిఎల్వోలు, తదితరు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదినోత్సవ వేడుకలకు ఆహ్వానం

### మధిర టౌన్, మండల అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు పారుపల్లి విజయ్ కుమార్



**మధిర, జూన్ 14 (మనం న్యూస్) :** మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక �డ విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించబడిన తరువాత మధిర పట్టణంలో భారీ బైక్ ర్యాలీ ,సిద్ధి వినాయక స్వామి దేవాలయం, శివాలయంతో పాటు పలు సేవా సంస్థలలో అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నట్లు అలానే కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం కూడా ఏర్పాటు చేయబడుతున్నందున క కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు మరియు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి బైక్ ర్యాలీతో పాటు అన్ని కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మధిర కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ ప్రకటనలో తెలియజేశారు.

# నకిలీ పత్తి విత్తనాలు సరఫరా చేస్తే కేసు పెట్టాలి

### మార్క్ పేడ్ మొక్కజొన్నల డబ్బులు ఖాతాలో జమ చేయాలి..

### రైతులకు యూరియా ముందస్తుగా నిలవలు చేయాలి..

### సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు



**చింతకాని జూన్ 14 (మనం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విత్తనాలు తయారు చేసే కంపెనీల పై ఆంక్షలు విధించాలని గుర్తింపు పొందిన విత్తన సంస్థలకు మాత్రమే అనుమతులు ఇవ్వాలని, నకిలీ విత్తనాలు సరఫరా చేసే కంపెనీలపై పీడియట్ కేసు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని రాయల వీరయ్య భవనం లో పార్టీ మండల కమిటీ సమావేశంలో తోటకూరి వెంకట నరసయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతున్న ఎక్కువ శాతం నకిలీ విత్తనాలు తయారు చేసి రైతుల్ని నిలువున ముంచేస్తున్నారని గతంలో నాసిరక విత్తనాలు నాటడం దిగుబడి రాక రైతుల పూర్తిస్థాయిలో నష్టపోయి పురుగులు కీటకాలు ఎక్కువగా ప్రత్యక్షమై పంట దిగుబడి తగ్గిపోయిందన్నారు. నాసిరకం కంపెనీలపై దృష్టి పెట్టి వాటిని అరికట్టాలన్నారు అంతే కాకుండా మార్కెట్ కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసి రెండు నెలలు పూర్తయితున్న కానీ మొక్కజొన్నలు అమ్ముకున్న రైతులు ఖాతాలలో డబ్బులు తక్షణమే జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా గత సీజన్లో రైతులు యూరియా కొరకు చాలా అవస్థలు పడిన పరిస్థితి చూశామన్నారు అలాంటి పరిస్థితి కాకుండా ప్రభుత్వం ముందస్తుగా ఈ వ్యవసాయ సీజన్లో రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని కోరారు రైతందానికి ఎక్కువ శాతం ప్రాముఖ్యత ఇస్తేనే ఏ ప్రభుత్వమైనా ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుగుల్లి గోపాలరావు వత్సవాయి జానకి రాములు, దేశ బోయిన ఉపేందర్. మధిర డివిజన్ కమిటీ సభ్యులు ఆలస్యం రవి మడుపల్లి కిరణ్ బాబు మండల కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు కాటబత్తిని వీరబాబు లింగం కోటి వాకా సీతారామిరెడ్డి, గడ్డం రమణ కోటేశ్వరరావు నన్నక కృష్ణమూర్తి జల్లేపల్లి పుల్లయ్య రౌతు అప్పారావు ఓబిన బోయిన అచ్చయ్య బల్లి వీరయ్య పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

### తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు



**చింతకాని జూన్ 14 (మనం న్యూస్)** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వేసవి సెలవుల అనంతరం సోమవారం జూన్ 15 నుంచి బడులు పునఃప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాల పరిశుభ్రత మధ్యాహ్నం భోజనం తయారు చేసే విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు తెలియజేశారు. దీంతో 2026-27 విద్యా సంవత్సరం అధికారికంగా మొదలవనుంది. ఈ క్రమంలో పేద విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, తీర్లాపురం ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడమే కాకుండా, విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా తీర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు పలు కీలక చర్యలు చేపడుతున్నారు. స్కూళ్లలో విద్యార్థుల చేరికలను గణనీయంగా పెంచేందుకు తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇప్పటికే 'బడిబాట' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించి గత విద్యా సంవత్సరంతో పోలిస్తే ప్రతి ప్రభుత్వ పాఠశాలలో కనీసం 10 శాతం మేర కొత్త అడ్మిషన్లను పెంచాలని,ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ప్రతిభ కలిగిన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫాం ప్రభుత్వం అందిస్తోందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి గ్రామ అభివృద్ధి బాటలో తమ వంతు సహకారాలు అందించాలని ఈ సందర్భంగా తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు తెలియజేశారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం



**ఎర్రుపాలెం, జూన్ 14 (మనం న్యూస్) :** మండల పరిధిలో వెంకటాపురం గ్రామానికి చెందిన.మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన బోగ్గుల శ్రీనివాస్ రెడ్డి కి ఘనంగా సన్మానించిన బనిగండ్లపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో. గ్రామ సర్పంచ్ బలుసుపాటి జయరాజు ఉపసర్పంచ్ వేమిరెడ్డి రామిరెడ్డి.పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షుడు శీలం అక్కిరెడ్డి.మాజీ సొసైటీ అధ్యక్షులు యన్నం సత్యనారాయణ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ బండి రామకృష్ణ వార్డ్ నెంబర్స్.మిద్దె వెంకటేశ్వర్లు నంద్రు పురుషోత్తం శీలం సత్యనారాయణ రెడ్డి గూడూరు శ్రీనివాస్ రెడ్డి.శీలం నరేందర్ రెడ్డి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి బండారు శ్రీనివాసరావు బాణాల రమ కోటయ్య థామస్ నాన్నయ్య మోహన్రావు తదితరులు పాల్గొన్నారు

# జేఈఈ అడ్వాన్సుడ్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థికి సన్మానం



**ఎర్రుపాలెం ,జూన్ 14 (మనం న్యూస్) :** మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామానికి చెందిన బొబ్బిళ్ళ పాటి నాగేశ్వరరావు సువార్త దంపతుల కుమారుడు విక్టర్ పాల్ ఇటీవల విడుదలైన. జెఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఆల్ ఇండియా ర్యాంక్ 1927 ర్యాంకుతో ఉత్తీర్ణులై ఐఐటి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాసు) నందు నావల్ ఆర్కిస్ట్రర్ అండ్ ఒషన్ ఇంజనీరింగ్ విభాగంలో సీటు సాధించిన బొబ్బిళ్ళపాటి విక్టర్ పాల్ ను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిళ్ళ పాటి బాబురావు ఆధ్వర్యంలో స్థానిక ఏబీఎన్ చర్చ్ నందు సంఘ పెద్దలచే ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పేద వర్గాలకు సహాయపడాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు స్థానిక పాస్టర్ చోరగుడి అశోక్ కుమార్ బొబ్బిళ్ళపాటి రమేష్ బొబ్బిళ్ళపాటి దేవ సహాయం వేల్పుల బెంజిమెన్ బొబ్బిళ్ళ పాటి క్రిస్టఫర్ బొబ్బిళ్ళపాటి విలియం స్థానిక మహిళలు,యువత తదితరులు పాల్గొన్నారు




# మనం సత్తుపల్లి

సత్తుపల్లి - వేంసూరు - పెనుబల్లి - కల్లూరు - తల్లాడ

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**వేంసూరు, జూన్ 14 (మనం న్యూస్)** మండల పరిధిలోని అడవి రామన్నపాలెం గ్రామపంచాయతీలో ఆదివారం గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ జుంజునూరి కృష్ణకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. శిబిరంలో ప్రముఖ వైద్యులు డా. కడారి రంజిత్ కుమార్ , డా. శిరీష సేవలు అందించారు. బి.పి., షుగర్, ఈసీజీ పరీక్షలతో పాటు జ్వరం, నీరసం, శరీర నొప్పులు తదితర ఆరోగ్య సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుచ్చకాయల శంకర్ రెడ్డి, బీసీ జేఏసీ తెలంగాణ కో-కన్వీనర్ నూనె హరిబాబు యాదవ్, వార్డు సభ్యులు ఎస్.కే. మొగల్ సాహెబ్, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అమెరికా లోని చార్లెట్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ..

### ప్రత్యేక ఆహ్వానితులు గా పాల్గొన్న కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి

### గ్లోబల్ తెలంగాణ ఆధ్వర్యం లో ఘన సత్కారం...



**తిరుమలాయపాలెం జూన్ 14 (మనం న్యూస్)** అమెరికాలోని చార్లెట్ నగరం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విదేశీ గడ్డపై తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, రాష్ట్ర సాధన చరిత్రను గుర్తు చేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం లో తిరుమలాయపాలెం మండలం ఏలువారిగూడెం గ్రామానికి చెందిన కీర్తిశేషులు యల్మారెడ్డి సత్తిరెడ్డి కుమారుడు యువ కాంగ్రెస్ నేత ఎన్నారై సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ తెలంగాణ ప్రతినిధులు యల్మారెడ్డి నరేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి తెలంగాణ ఉద్యమానికి, ప్రవాస తెలంగాణ సమాజానికి ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాట్లాడిన నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రం అనేది లక్షలాది మంది ప్రజల ఆకాంక్షలు, విద్యార్థుల త్యాగాలు, అమరవీరుల బలిదానాల ఫలితమని పేర్కొన్నారు. దశాబ్దాల పాటు సాగిన ఉద్యమంలో ఎన్నో కుటుంబాలు కన్నీరు మున్నీరయ్యాయని, ఇక బలిదానాలు వద్దనే భావనతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం చేసిన సోనియా గాంధీకు తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2014 నుండి 2023 వరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తే ఆంధ్రాలో అధికారం కోల్పోతామని తెలిసికూడా నాకు అధికారం ముఖ్యం కాదు తెలంగాణ ఆత్మ గౌరవమే ముఖ్యమని ఆలోచించి తెలంగాణకు స్వేచ్ఛ స్వతంత్ర ఇవ్వాలని ఆలోచించి ఆరోజు యు పి ఐ చైర్ పర్సన్ సోనియా గాంధీ ఏర్పాటు చేస్తే 2014 నుండి 2023 నవంబర్ వరకు తెలంగాణ ప్రజల ఆశయాలను నియంతృత్వ పోకడలతో తెలంగాణలో పాక్షిక విధ్వంసాన్ని సృష్టించారు ఆనాటి పరిపాలకులు. 2023 లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 2014 ముందు తెలంగాణ సాధనలో అమరులైన కుటుంబాలను వాళ్ళు గుర్తించింది లేదు 2023 మా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాట తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా అధికారికంగా ప్రకటించి తెలంగాణ ప్రజల్లో వారికి ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరిచినారు. తెలంగాణలో అమరవీరులలో ఫస్ట్ గుర్తుకొచ్చే పేరు మారోజు శ్రీకాంత్ చారి కానీ ఇంతవరకు ఆమె పేరు కూడా ఎత్తని గత పాలకులు ప్రజాపాలన ఏర్పడ్డ తర్వాత అమరవీరులకు మొదటి స్థానం కల్పించాలని ఉద్దేశం తో శ్రీకాంతాచారి తల్లికి ప్రభుత్వంలో ప్రత్యేకమైన స్థానం ఏర్పాటుచేసి అమరవీరులపై చిత్తశుద్ధిని సాటుకున్నారు. విదేశీ గడ్డపై తెలంగాణ జెండా రెపరెపలాడుతుండటం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి, కల్వల విశ్వేశ్వర్ రెడ్డి, శ్రీకర్, రవీందర్ రెడ్డి, మన్మోహన్, స్నేహిత్, అద్విత్, తదితరులు పాల్గొన్నారు

# దాహార్తి తీర్చిన సేవా హస్తం

### రూ.2.40 లక్షలతో మూడు ఉచిత చేతి పంపుల ఏర్పాటు

### సిడిఎ కార్యదర్శి, ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్



**కల్లూరు టౌన్, జూన్ 14 (మనం న్యూస్) :** ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మండలంలోని లింగాల, పోచారం గ్రామాలతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని కప్పలబంధం గ్రామంలో మొత్తం రూ.2.40 లక్షల వ్యయంతో మూడు ఉచిత మంచినీటి చేతి పంపులను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ చేతి పంపులను సీడీఏ కార్యదర్శి, అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవ. ఎనోష్ కుమార్ ఏర్పాటు చేయగా కప్పలబంధం గ్రామంలో, పోచారం ఎస్సీ కాలనీలో గ్రామ సర్పంచ్ కట్టా ధనమ్మ, మాజీ జెడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్, లింగాల గ్రామ సర్పంచ్ వేము కృష్ణతో కలిసి సిడిఏ కార్యదర్శి ఏనోష్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెవ ఎనోష్ కుమార్ మాట్లాడుతూ ఆయా గ్రామాల ప్రజలు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ప్రజల కష్టాలను తెలుసుకున్న వెంటనే స్పందించి సీడీఏ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా చేతి పంపులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి, ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని వెల్లడించారు. ప్రజల దాహార్తిని తీర్చడమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనానికి స్వచ్ఛమైన నీరు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమాజ సేవే పరమావధిగా సీడీఏ సంస్థ నిరంతరం పేదలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, విద్య, తాగునీటి రంగాల్లో సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయని చెప్పారు. గ్రామాల్లో ఉచిత మంచినీటి పంపులు ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను గుర్తించి వెంటనే పరిష్కరించిన సీడీఏ సంస్థకు, రెవ ఎనోష్ కుమార్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, మహిళలు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో అధునాతన వైద్య సేవలు

### ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు



**నేలకొండపల్లి, జూన్ 14 (మనం న్యూస్) :** సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన 42వ నెల నెలా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 142 మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీ జీర్ణకోశ సమస్యలకు, దంత వైద్య చికిత్సలతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ఈ సందర్భంగా ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని ప్రజలకు అందుబాటులో మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం ఎన్జీఆర్ ఫౌండేషన్ పాటుపడుతుందని తెలియజేశారు. వైద్య సేవలు అందించిన డాక్టర్ భారవి చీకటి ఎండి, డీఎం, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, ప్రముఖ వైద్యులు డాక్టర్ పి సుబ్బారావు వైద్య నిపుణులు డాక్టర్ వెచ్చ సంపత్ వైద్య సేవలకు సహకారం అందించిన వాలంటీర్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీపీ చెక్ చేసి, మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించిన ఈగ అనిల్ కుమార్, గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, షేక్ తానీష, ఎన్జీఆర్ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి మాటూరి శేషగిరిరావు కీర్తిశేషులు సుగుణ దంపతుల కుమారుడు సుబ్రహ్మణ్యం అల్పాహార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ సెక్రటరీ కే వీ రెడ్డి, జాయింట్ సెక్రటరీ చెఱువు నరసింహారావు, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు, కొంగర నారాయణరావు, షేక్ జమాల్ పాషా, గుత్తా లక్ష్మీ నరసయ్య, వాలంటీర్ సేవలు అందించిన వల్లంచెట్ల భాస్కరరావు, చిట్లా భాస్కరరెడ్డి, షేక్ అబ్దుల్ నబీ, దండా సైదారావు, మంకెనపల్లి నరసింహారావు, కొత్తా సోమశేఖర్, షేక్ అబ్దుల్ రహీం, సిరికొండ నాగేశ్వరరావు, సిరికొండ ఉమామేశ్వరి, సామాల మల్లికార్జునరావు, బొడ్డు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టకు ధ్వజస్తంభాలు సిద్ధం



**ఎర్రుపాలెం, జూన్ 14 (మనం న్యూస్) :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జరగనున్న నూతన ధ్వజస్తంభాల ప్రతిష్ట మహా కుంభాభిషేకం కార్యక్రమాలపై గ్రామస్తులతో ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్రావు అవగాహన సమావేశం ఆదివారం నిర్వహించారు పద్మావతి,అలివేలుమంగ శివాలయంలలో నూతనంగా ప్రతిష్టించనున్న ధ్వజస్తంభంలు గ్రామానికి చేరుకోవడంతో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు శ్రీవకులా మాత స్టేడియం నిర్మాణదాత ఖమ్మం కేఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి ఆలయ అర్చకులు సిబ్బంది ధ్వజ స్తంభములను పరిశీలన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పెద్ద పండుగలా ఈ నెల 29 నుంచి జూలై 3 వరకు జరిగే ఆలయ నూతన ధ్వజస్తంభ మహా కుంభాభిషేకం కార్యక్రమాలకు గ్రామస్తులు భక్తులు వేలాదిగా విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈవో కొత్తూరు జగన్మోహన్రావు,ధర్మకర్త ఉప్పల విజయ దేవశర్మ ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ, ఎల్వి నారాయణరెడ్డి నన్న పనేని రామారావు సుఖవాసి రమేష్ అంకశాల శ్రీనివాసరావు వేమిరెడ్డి అంకిరెడ్డి, వీరమాచినేని జగదీష్ బాబు బుక్య బాలాజీ సోప్పవరపు శ్రీనివాసరావు,శ్యాం ప్రసాద్ మేడ భాను ప్రతాప్,ఎం తదితర గ్రామస్తులు ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# సుదీర్ఘ కాల ప్రధానిగా మోడీ రికార్డ్...



**కొత్తగూడెం టౌన్ జూన్ 14 (మనం న్యూస్)**
లక్ష్మీదేవి పల్లిలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు.. ముఖ్యఅతిథిగా నల్లగొండ ఇన్చార్జి సన్నే ఉదయ్ ప్రతాప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో అత్యధిక కాలం 12 ఏళ్లకు పైగా సుస్థిర , సుపరిపాలన అందించిన ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ అరుదైన రికార్డు సృష్టించారని తెలిపారు. భారతదేశ మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ రికార్డును అధిగమించారని తెలిపారు. ఏ ప్రభుత్వమైనా వరుసగా రెండుసార్లు గెలవడం కష్టమని , మోడీ 2014, 2019, 2024 లో మూడవసారి ప్రధానిగా ఎన్నికై రికార్డు సృష్టించారన్నారు. అవినీతి ఆరోపణలు లేని ప్రధానిగా మోడీ నిలిచారన్నారు. బిజెపి ప్రాతినిధ్యం లేని రాష్ట్రాల అభివృద్ధికి పక్షపాతం లేకుండా వేల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు.. 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేసారని, రక్షణ రంగానికి 26 వేల కోట్ల రూపాయలు కేటాయించారని ఆయుధాల్లోకి బుల్లెట్లను కొని స్థాయి నుంచి మిస్సైల్స్ తయారు చేసే స్థాయికి భారతదేశం పెరిగిందన్నారు, సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్ భారత సైనిక వ్యవస్థ పటిష్టతను ప్రపంచానికి చాటి చెప్పారన్నారు.
గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల ఆత్మగౌరవం నిలబెట్టేందుకు 16 కోట్ల మరుగుదొడ్లు..
నాలుగు కోట్ల మందికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్ల నిర్మాణం.. కట్టెల పొయ్యి ,పొగతో మహిళలు తమ ఆరోగ్యాన్ని కోల్పోతున్న నేపథ్యంలో ఉజ్వల యోజన పథకం ద్వారా 11 కోట్ల మందికి గ్యాస్ కనెక్షన్లు ఇప్పించారని తెలిపారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు ఆర్థిక సహాయం,
ఉమ్మడి ఖమ్మం జిల్లాకు
**200 కోట్లతో భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ అభివృద్ధి..**
ఆస్పిరేషన్ జిల్లాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 50 కోట్ల నిధుల కేటాయింపు..
జాతీయ రహదారుల అభివృద్ధి,దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం అభివృద్ధికి ప్రసాదం పథకం కింద 90కోట్ల నిధులు కేటాయించిన ఘనత బిజెపికి దక్కుతుందన్నారు. దేశంలో 15 కోట్ల మందికి నల్లా ద్వారా తాగునీరు అందించిన ఘనత మోడీ కే దక్కుతుందన్నారు.. కమ్యూనిస్టు పార్టీలు సింగిల్ గా పోటీ చేసి గెలిచే సత్తా లేని తోక పార్టీలని బిజెపిని విమర్శించడం తప్పవారికి మరేమీ పని లేదన్నారు. ఎన్నికల ముందు తిట్టిన పార్టీలతో సీట్ల కోసం పొత్తులు పెట్టుకుంటారని ఎద్దేవా చేశారు. పార్టీ కార్యాలయం కోసం ప్రభుత్వం దగ్గర తక్కువ రేటుకు స్థలాన్ని కొని వ్యాపార స్థలాలుగా మార్చాలని విమర్శించారు. కేంద్ర అభివృద్ధి పథకాలను రాష్ట్రం చేస్తున్నట్లుగా చెప్పుకుంటున్నట్లు విమర్శించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఎయిర్పోర్ట్ కు మంజూరుకు కేంద్రం సిద్ధంగా ఉన్నా స్థలం చూపించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు..బిజెపిని విమర్శించిన మహామహులు మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, స్టాలిన్ రాజకీయ సన్యాసం తీసుకున్నారని ఎద్దేవా చేశారు..ఈ కార్యక్రమంలో మీడియా ఇంచార్జ్ నంబూరి రామలింగేశ్వర రావు.. చెరుకు భాగ్యలక్ష్మి కార్పొరేటర్.. డాక్టర్ జాటోత్ వెంకన్న..పూనెం బిక్షపతి,కృష్ణయ్య..పూనియా నాయక్..రామారావు.. కుమార్, తుంపురి శివ.. ఎస్ ఐ ఆర్ జిల్లా కన్వీనర్.. మోహన్ కృష్ణ ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్స్, సెక్రటరీస్,ట్రెజర్స్ స్కూలింగ్ కార్యక్రమం

- ఏర్పాటు చేసిన లయన్ ఎడవల్లి కృష్ణ
- ముఖ్య అతిథిగా గవర్నర్ కేవీ ప్రసాద్
- ప్రజలకు సేవా చేయడం నా లక్ష్యం : ఎడవల్లి కృష్ణ



కొత్తగూడెం టౌన్ జూన్ 14 (మనం న్యూస్)
కొత్తగూడెం నియోజకవర్గం స్థానిక సూర్య ప్యాలెస్ హోటల్ నందు లయన్ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్, సెక్రటరీస్,ట్రెజర్స్, స్కూలింగ్ కార్యక్రమము ఏర్పాట్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమములో ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుబై క్లబ్స్ నుండి ప్రెసిడెంట్స్,సెక్రెటరీస్,ట్రెజర్స్ మరియు ఆర్ సి,జడ్స్,పీ.డి.జీ లు తదితరులు పాల్గొనీ కార్యక్రమములు విజయవంతం చేయడం జరిగింది ముఖ్య అతిథిగా గవర్నర్ కేవీ ప్రసాద్ పాల్గొన్నారు,ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి కాబోయే వి.డి.జి 1 యం.ప్రభాకర్ రెడ్డి,వి.డి.జీ 2 ఎడవల్లి కృష్ణ,వి.డి.జి 3 లగడపాటి ప్రభాకర్ లు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ లో ఉండి సేవ చేయడం చాలా సంతోషంగా ఉంది,ప్రజా సేవ చేయడంలో ఉన్న ఆనందం మరి ఎక్కడ దొరకదు ఉమ్మడి ఖమ్మం జిల్లా లో. ఉన్న అన్ని క్లబ్స్ నీ అభివృద్ధికి కృషి చేస్తామని,అందరూ కూడా లయనిజంలో ఉండి సేవే మార్గం గా ముందుకు నడవాలని సేవా చేసే ప్రతి క్లబ్ కి కూడా పది వేల రూపాయలు ఇస్తామని ఎడవల్లి తెలిపారు,లయన్స్ క్లబ్ లో నంబర్ గా చేరండి ప్రజలకు సేవా చేయండి లయన్స్ లో చేరే వారు గవర్నమెంట్ ఉద్యోగి అయిన కానీ ఏమి ఇబ్బంది ఉండదని కొందరు ఉద్యోగులు వెనుక అడుగు వేస్తున్నారు అలా కాకుండా సేవా చేసే మంచి మనసు ఉండి ముందుకు రావాలని,ఇప్పటికే నిను అనేక సేవా కార్యక్రమాలు చేసి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి కష్టాల్లో తోడుగా ఉంటూ ముందుకు సాగుతున్నాను, నిను రాబోవు రోజుల్లో లయన్స్ క్లబ్ అంటే ఏవిధంగా సేవా లో ముందు ఉంటుందో చూపిస్తానని ఎడవల్లి కృష్ణ ,ప్రభాకర్ రెడ్డి,ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమములో, వైస్ గవర్నర్ 1,సతీష్ కుమార్,పి.డి.జి లు మోహన్ రెడ్డి,శివ ప్రసాద్,కోటేశ్వరరావు,గోపాల్ రెడ్డి,రాఘవరెడ్డి,జి.ఎల్.టి కో ఆర్డినేటర్స్ శివ శంకర్,ఆర్.సి, జెడ్స్,డీసీ లు రాయల శాంతయ్య,పితాని సత్యనారాయణ,జె.బి మోహన్,సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



మనం

కొత్తగూడెం
కొత్తగూడెం కార్పొరేషన్ - సింగరేణి

# ముఖ్యమంత్రి పంపిన లేఖ, పుష్పగుచ్ఛం అందుకోవడం సంతోషకరం

- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు
- ఆదరాభిమానాలు చూపి శుభాకాంక్షలు అందించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు
- ప్రజా సేవలో నిరంతరం ఉంటూ ప్రజా పక్షాన పోరాటాలు కొనసాగిస్తా
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం టౌన్ జూన్ 14 (మనం న్యూస్)**
హైదరాబాద్/కొత్తగూడెం : జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపిన లేఖ, పుష్పగుచ్ఛం అందుకోవడం సంతోషకరమని, తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కూనంనేని సాంబశివరావు జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి శుభాకాంక్షలు తెలుపుతూ రాసిన లేఖతో పాటు పుష్పగుచ్ఛాన్ని ఆదివారం హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్‌కు పంపారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చూపిన గౌరవానికి, ఆదరానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా తనపై ఆదరాభిమానాలు చూపిస్తూ ఫోన్లు, సామాజిక మాధ్యమాలు, ప్రత్యక్షంగా తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు అందించిన పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు ప్రతిఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజా సేవలో నిరంతరం ఉంటూ ప్రజా పక్షాన పోరాటాలు కొనసాగిస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# నకిలీ విత్తన మాఫియాపై ఉక్కుపాదం మోపాలి

**: లావుడ్యా సత్యనారాయణ నాయక్**



**సుజాతనగర్, జూన్ 14 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రైతులను నష్టపరుస్తున్న నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ శాఖ అధికారులు, టాస్క్‌ఫోర్స్ బృందాలు కఠిన చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ సుజాతనగర్ మండల అధ్యక్షుడు లావుడ్యా సత్యనారాయణ నాయక్ డిమాండ్ చేశారు. ఫెర్టిలైజర్ దుకాణాలపై ప్రతిరోజూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నకిలీ విత్తనాల విక్రయంలో పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలతో పాటు లైసెన్సులు రద్దు చేయాలని కోరారు. ప్రతి దుకాణంలో లైసెన్స్ వివరాలు, అనుమతి పొందిన విత్తన కంపెనీల పేర్లు, స్టాక్, ధరలు మరియు ఫిర్యాదు నంబర్లను స్పష్టంగా ప్రదర్శించే సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా పత్తి విత్తనాల విక్రయాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సిండికేట్ గాళ్ళ ఇష్టారాజ్యం

- అక్రమంగా మద్యం అధిక రేట్లతో అమ్మకాలు
- ఊరూరా బెల్టు షాపులు
- దొంగచాటు రవాణా,
- నిమ్మకు నీరెత్తినట్లు ఎక్సైజ్, పోలీస్ శాఖలు
- రాత్రీ పగలనే తేడా లేకుండా 24 గంటలు యధేచ్ఛగా సాగుతున్న అమ్మకాలు
- రహస్య స్థావరాల నుంచి అడవి దారుల పొంటి బెల్టు షాపులకు చేరుతున్న పెద్ద బ్రాండ్ల మందు?
- వైన్ షాపుల్లా మంచి బ్రాండ్లు మాయం.
- తాగుడుకు బానిసలై ఆగమైతున్న కూలీలు, పోరగాళ్లు






**అశ్వారావుపేట, జూన్ 14(మనం న్యూస్,)**
అక్రమ మద్యం అమ్మకాలు, ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేట్లకు మందు నమ్ముతున్నారనే పంచాయితీ ఇప్పుడు జనాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది. సంబంధిత శాఖల అధికారులకు ఫిర్యాదులు చేసినా, వీడియో ఆధారాలు చూపెట్టినా.. ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడంపై జనాలు మండిపడుతున్నారు. బెల్టు షాపులను బంద్ చేయించాలని, ఎమ్మార్పీ రేటు కంటే ఎక్కువకు అమ్మకుండా చూడాలని, దొంగచాటు రవాణాపై గట్టి నిఘా పెట్టాలని స్థానిక జనాలు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యం, ఊర్లల్ల శాంతిభద్రతల దృష్ట్యా అధికారులు గట్టిగా తనిఖీలు చేసి అసలు నిజాలను బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నారు అశ్వారావుపేట లో అక్రమ మద్యం అమ్మకాలు అడ్డూఅదుపూ లేకుండా సాగుతున్నాయనే ముచ్చట స్థానికంగా పెద్ద దుమారమే రేపుతోంది. ఎక్సైజ్ మరియు నిషేధ శాఖతో పాటు, స్థానిక పోలీస్ శాఖ పర్యవేక్షణ పూర్తిగా లోపించిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్న తరుణంలో.. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ఉన్న పలు ఊర్లల్ల, సందులల్ల బెల్టు షాపులు యథేచ్ఛగా నడుస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. మందును అదుపులో పెట్టే విషయంలో సంబంధిత శాఖలు ఇంకా చురుగ్గా పని చేయాల్సిన అవసరం ఉందని జనాలు గట్టిగా పేర్కొంటున్నారు.

**రహస్య స్థావరాలు.. గుట్టుచప్పుడు కాకుండా బండ్లల్ల సరఫరా**

ఈ మద్యం దందా వెనుక కొంతమంది వ్యక్తుల నెట్‌వర్క్ పకడ్బందీగా పనిచేస్తోందని స్థానికులు చెబుతున్నారు. పర్మిషన్ ఉన్న వైన్ షాపుల నుంచి వచ్చే పెద్ద పెద్ద బ్రాండ్ల మద్యం సీసాలను నేరుగా బెల్టు షాపులకు తీసుకెళ్లకుండా, ముందస్తుగా కొన్ని రహస్య ప్రాంతాల్లో ఉన్న నిల్వ కేంద్రాలకు (గోదాములకు) తరలిస్తున్నారనే సమాచారం స్థానికంగా వినబడుతోంది. ఆ తర్వాత ప్రత్యేక వాహనాల ద్వారా, అడవి దారుల పొంటి, ఎవరూ లేని నిర్మానుష్య మార్గాల గుండా గ్రామాల్లోని బెల్టు షాపులకు చేరవేస్తున్నారని చెబుతున్నారు. ఈ దొంగచాటు రవాణా ద్వారా కొంతమంది భారీగా పైసలు సంపాదిస్తూ, సామాన్య జనాల ఆర్థిక పరిస్థితిని పూర్తిగా దెబ్బతీస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఇదే సమయంలో అక్రమ మద్యం రవాణా జరుగుతున్నట్లు కనబడుతున్న కొన్ని వీడియోలు కూడా బయటకొచ్చినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఈ వీడియోలపై సమగ్ర విచారణ జరిపి అసలు వాస్తవాలను నిర్ధారించాలని జనాలు కోరుతున్నారు.

**ప్రజల సొమ్ముతో జీతాలు.. క్షేత్రస్థాయిలో చర్యలు ఎక్కడ?**

అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టే విషయంలో సంబంధిత శాఖల పనితీరుపై ఇప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా జనాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. సామాన్య ప్రజలు కట్టే పన్నుల రూపంలో ఉన్న ప్రజా సొమ్ము నుంచే అధికారులకు జీతభత్యాలు అందుతున్నాయని గుర్తు చేస్తున్న స్థానికులు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న అక్రమాలపై ఎందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదని నిలదీస్తున్నారు. బెల్టు షాపుల దందాపై బాధితులు, ప్రజాసంఘాల నాయకులు ఎన్నోసార్లు ఫోన్లు చేసినా, ఫిర్యాదులు అందించినా తగిన స్పందన రావడం లేదని వాపోతున్నారు. "జనాల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ఎందుకు ఫెయిల్ అవుతున్నారు?" అంటూ గట్టిగా ప్రశ్నిస్తున్నారు.

**ఇరవై నాలుగు గంటలూ మద్యం విక్రయాలు?**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం మందును కేవలం పర్మిషన్ ఉన్న షాపుల్లోనే, అది కూడా పెట్టిన టైం ప్రకారం మాత్రమే అమ్మాల్సి ఉంటుంది. కానీ అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంతో పాటు చుట్టుపక్కల మండలాల్లో పరిస్థితి దీనికి పూర్తిగా ఉల్టాగా ఉందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా టౌన్ సెంటర్లలోనే పెద్ద సంఖ్యలో బెల్టు షాపులు నడుస్తూ రూల్స్‌ను బహిరంగంగా ఉల్లంఘిస్తున్నాయని పేర్కొంటున్నారు. ఇరవై... నాలుగు గంటలూ ఎక్కడ పడితే అక్కడ మందు అందుబాటులో ఉంటోందని అంటున్నారు.

**బ్రాండెడ్ మద్యం మాయం.. బెల్టు షాపులకే ప్రాధాన్యం**

స్థానిక జనాలు ఎక్కువగా ఇష్టపడే మెన్షన్ హౌస్, ఓల్డ్ అడ్మిరల్, రాయల్ స్టాగ్, నాక్ అవుట్, కింగ్ ఫిషర్ లాంటి ప్రముఖ బ్రాండ్లు మామూలు పర్మిషన్ ఉన్న వైన్ షాపులకు వెళ్తే సామాన్యులకు దొరకని పరిస్థితి ఏర్పడిందని కస్టమర్లు చెబుతున్నారు. ఈ పెద్ద బ్రాండ్లను భారీ మొత్తంలో దాచిపెట్టి, వాటిని నేరుగా బెల్టు షాపులకు తరలిస్తున్నారనే ప్రచారం స్థానికంగా నడుస్తోంది. అక్కడ ఒక్కో సీసాపై గరిష్ట చిల్లర ధర (ఎమ్మార్పీ) కంటే అదనంగా భారీ మొత్తంలో వసూలు చేస్తూ సామాన్యులపై మోయలేని భారం మోపుతున్నారని చెబుతున్నారు. అదనపు లాభాల కోసం కొంతమంది సిండికేట్‌గా మారి ఈ దందా చేస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.కొన్ని బెల్టు షాపుల్లో ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేట్లకు మద్యం అమ్ముతున్నట్లు కనిపిస్తున్న వీడియోలు కూడా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి నిజానిజాలను తేల్చాలని జనాలు కోరుతున్నారు.

**నిమ్మకు నీరెత్తిన ఎక్సైజ్, పోలీసు శాఖలు :**

అటు ఎక్సైజ్ శాఖతో పాటు, ఇటు శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీస్ శాఖ కూడా ఈ వ్యవహారంలో ఇంకా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అక్రమ మద్యం అమ్మకాలపై అనుకున్న స్థాయిలో చర్యలు కనిపించడం లేదని చెబుతున్నారు. జనాల ఫిర్యాదులపై అధికారులు స్పందించే తీరు ఇంకా మెరుగవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

**పక్కదారి పడుతున్న యువత.. ప్రజా సంఘాల ఆందోళన**

గ్రామగ్రామాన, వీధివీధినా మందు ఇంత ఈజీగా దొరుకుతుండటంతో స్థానిక పోరగాళ్లు, కూలీలు తాగుడుకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ప్రజా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కష్టపడి సంపాదించిన పైసల్లో ఎక్కువ భాగం మద్యం కోసమే ఖర్చవుతుండటంతో పేద కుటుంబాలు తిండిలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొంటున్నాయి. అధికారుల నిర్లక్ష్య వైఖరిపై, అక్రమ మద్యం అమ్మకాలపై స్థానిక ప్రజా సంఘాలు తీవ్ర అసంతృప్తిని వెళ్లగక్కుతున్నాయి.

**ఉన్నతాధికారులు స్పందించాలన్న డిమాండ్**

ఇప్పటికైనా పెద్ద సార్లు స్పందించి, అశ్వారావుపేట నియోజకవర్గంలో అక్రమ మద్యం నిల్వ కేంద్రాలు, అనుమానాస్పద రవాణా వ్యవస్థలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, బెల్టు షాపుల నడిపింపును బంద్ చేయించాలని జనాలు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, డ్యూటీల నిర్వహణలో నిర్లక్ష్యం చూపించిన వారిపై కూడా విచారణ జరిపి తగిన చర్యలు చేపట్టాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అలాగే అక్రమ మద్యం రవాణా, బెల్టు షాపులకు సప్లై చేయడం, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మడానికి సంబంధించినవిగా చెబుతున్న వీడియోలను కూడా అధికారులు పరిశీలించి, వాటిపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను జనాలకు వెల్లడించాలని స్థానికులు, ప్రజాసంఘాలు గట్టిగా కోరుతున్నాయి.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం.




# అశ్వారావుపేట

అశ్వారావుపేట - దమ్మపేట - అన్నపురెడ్డిపల్లి - చంద్రుగొండ - ములకలపల్లి

## కుటుంబ భరోసా చెక్కు పంపిణీ



**అశ్వారావుపేట, జూన్ 14(మనం న్యూస్) :** అశ్వారావుపేట మండలానికి చెందిన సాలి గోపాలకృష్ణ అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం గోపాలకృష్ణ కుటుంబ సభ్యులకు 1,60,000 రూపాయల కుటుంబ భరోసా చెక్కును తెలంగాణ రాష్ట్ర ఫోటో ఒవీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ చేతుల మీదుగా గోపాలకృష్ణ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు వేముల నరసింహారావు, జిల్లా అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వనచర్ల రామకృష్ణ, జిల్లా కన్వీనర్ పంపన రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు సవడం వెంకటేశ్వర్లు, శోభన్ రావు అశ్వరావుపేట మండల అధ్యక్షులు రంజాన్, గౌరవ సలహాదారులు ఆంజనేయులు, దమ్మపేట మండల అధ్యక్షులు ప్రభాకర్, అశ్వరావుపేట మండల ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.




## ప్రభుత్వాస్పత్రికి ట్యూబ్ లైట్లు, ఫ్యాన్ల వితరణ

**ఖమ్మం, జూన్ 14(మనం న్యూస్):**
ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్లో గవర్నమెంట్ హాస్పిటల్కుకు 130 ట్యూబ్ లైట్స్ 30 ఫ్యాన్లను కొంగర.రాధాక్రిష్ణ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల.యుగంధర్ చేతుల మీదుగా హాస్పటల్ డిప్యూటి సూపరిండెంట్ కిరణ్ కుమార్ కి అందజేశారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు దొబ్బల.సురేష్ , చంద్ర.శశి కుమార్, కొంగర.రాధాకృష్ణ ని యుగంధర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, రావూరి.సైదు బాబు, ఖమ్మం నగర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వాతావరణ పరిస్థితులకనుగుణంగా

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితులకు అనుగుణంగా సాగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. చెరువులు, కుంటలు మరియు ఇతర నీటి వనరులను శుభ్రపరచి వర్షపు నీటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడరాదని, పశువులను కూడా అక్కడ ఉంచరాదని రైతులకు హెచ్చరించారు. వేరుశనగ, సోయాబీన్, జొన్న, పెసర, కంది, మినుము వంటి పంటల విత్తనాలను విత్తే ముందు శాస్త్రీయ పద్ధతిలో విత్తన శుద్ధి చేయడం ద్వారా ప్రారంభ దశలో వచ్చే వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. వరి నారుమళ్ల కోసం నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకొని, తెలంగాణ సోనా (ఆర్ ఎన్ ఆర్–15048) వంటి అధిక దిగుబడి రకాలను వినియోగించాలని సూచించారు. వాతావరణ శాఖ జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకుని సాగు పనులు చేపట్టాలని రైతులకు వ్యవసాయ శాఖ అధికారి బాబురావు విజ్ఞప్తి చేశారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం.



# భద్రాచలం

భద్రాచలం - దుమ్ముగూడెం

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి :సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట



**భద్రాచలం, జూన్ 14 (మనం న్యూస్):** నేడు డివిజన్ ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల డివిజన్ స్థాయి అధికారులు సకాలంలో హాజరు కావాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు భూ సమస్యల పరిష్కారం మరియు వ్యక్తిగత సమస్యలతోపాటు డివిజన్లోని వివిధ రకాల సమస్యల గురించి ప్రజలు లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ, సంబంధిత డివిజన్ స్థాయి వివిధ శాఖల అధికారులు ఉదయం 10:30 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయం నకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.



## సిరి ట్రావెల్స్ యజమాని ఇంటి ముందు మృతదేహంతో ధర్నా

**భద్రాచలం క్రైమ్ ,జూన్ 14( మనం న్యూస్ ):** శనివారం భద్రాచలానికి చెందిన సన్నీ అనే డ్రైవర్ మొండికుంట ప్రాంతంలో యాక్సిడెంట్ జరిగి మరణించగా, మృతదేహాన్ని భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.. సన్నీ అనే వ్యక్తి సిరి ట్రావెల్స్ లో చాలా కాలం నుంచి పర్మినెంట్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. సిరి ట్రావెల్స్ యజమాని కనీసం స్పందించకుండా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సన్నీ కుటుంబ సభ్యులు భద్రాచలం ఐటిడిఏ రోడ్డు రూప స్కూల్ ప్రక్కన సిరి ట్రావెల్స్ యజమాని ఇంటి ముందు మృతదేహంతో ధర్నా చేపట్టారు... న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు... పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గిరిజన దర్బార్ కు అధికారులు సకాలంలో హాజరు కావాలి:పీవో

**భద్రాచలం ,జూన్ 14 (మనం న్యూస్):** భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నేడు నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.



## వికాసం పాఠశాలల్లో అడ్మిషన్లు ప్రారంభం

**భద్రాచలం ,జూన్ 14 (మనం న్యూస్ ):** భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో నడపబడుతున్న వికాసం పాఠశాలల్లో గిరిజన విద్యార్థులే కాకుండా ఎవరైనా చెవిటి మూగ దృష్టిలోపం, వికలాంగులైన బాలికలకు ఒకటవ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. వికాసం పాఠశాలలో చేరే బాల బాలికలకు గ్రూప్ హియరింగ్ ఎయిడ్, ఆడియో మెట్రి, స్పీచ్ థెరపీ, కంప్యూటర్ ల్యాబ్,టైలరింగ్ శిక్షణ నేర్పించడంతోపాటు సాంస్కృతిక, నృత్య శిక్షణ నిపుణులైన ఉపాధ్యాయులచే అందించడం జరుగుతుందని, దానితోపాటు స్కూలు యూనిఫార్మ్స్, రెండు జతలు ట్రాక్ షూస్, స్లిప్పర్స్, షూస్ సాక్స్, నోట్ బుక్స్, టెస్ట్ బుక్స్, బెడ్ షీట్స్, కార్పెట్స్, మంచాలు, పరుపులు, దిండ్లు, ప్లేట్, గ్లాస్, కాస్మోటిక్ అందించడం జరుగుతుందని అలాగే ప్రభుత్వము నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం ఆహారం అందించడం జరుగుతుందని అన్నారు. కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని చెవిటి, మూగ, దృష్టిలోపం వికలాంగులైన బాల బాలికలు ఏడు సంవత్సరముల నుండి 16 సంవత్సరముల వయసు గల పిల్లలను వికాసం పాఠశాలలో చేర్పించి పిల్లల యొక్క బంగారు భవిష్యత్తు బాగుపడేలా పిల్లల తల్లిదండ్రులు సహకరించాలని ఆయన కోరారు. ఇతర వివరముల కొరకు



సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9381181407,63 039 47240,80 74 55 09 53,96 522 72 266,9666 07 9593 నెంబర్లను సంప్రదించి తెలుసుకోవాలని ఆయన కోరారు.

## బీజేపీ బలోపేతానికి బాధ్యతాయుతంగా పనిచేయాలి : కుంజా ధర్మా

**భద్రాచలం,జూన్ 14( మనం న్యూస్):** భద్రాచలంలో బీజేపీ నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కుంజా ధర్మా మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలో అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ అని అన్నారు. పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త ఒక బాధ్యతను స్వీకరించి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి ప్రజల్లో పార్టీపై మరింత విశ్వాసం పెంచే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే కార్యక్రమాలు, సభ్యత్వ విస్తరణ, బూత్ స్థాయి నిర్మాణం,పార్టీ సంస్థాగత బలోపేతంపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ప్రజా సమస్యలకు సంబంధించిన పలు అంశాలపై సమావేశంలో చర్చించి తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భద్రాచలం మండల ఇంచార్జ్ తాటి పాముల ఐలయ్య, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీ ని వా స్ , నాయకులు నిడద వోలు నాగబా బు, పి.సి. కేశవ్, ము త్యాల చంద్ర శేఖర్, చెల్లుబోయిన వెంకన్న, ఆవుల సుబ్బారావు, అల్లాడి వెంకటేశ్వర రావు, దేవరపల్లి వెంకటేశ్వర్లు, అల్లాడి వెంకట సుబ్బారావు, శేర్ శ్రీనివాస్, గంగులకుర్తి రామాచారి, జి. వెంకటేశ్వర్లు, గార్లపాటి శ్రీనివాస్, అన్నం సాయి లక్ష్మణ్, మండల గురుసాయి, జె. ప్రభాకర్, లంకా విమల, కెల్లా అప్పారావు, సి.హెచ్. పాపయ్య, పి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు బ్రిడ్జి మీద నుండి కింద పడి యువకుని మృతి

**- మృతదేహాన్ని ఆలస్యంగా గుర్తించిన కుటుంబీకులు**



**దుమ్ముగూడెం జూన్ 14 (మనం న్యూస్ ):** ద్విచక్ర వస్తు ప్రమాదవశాత్తు బ్రిడ్జి పైనుండి కిందపడి యువకుడు మృతి చెందిన సంఘటన దుమ్ముగూడెం మండల పరిధి చిన్నార్ల గూడెం కొంగ వాగు బ్రిడ్జి వద్ద జరిగింది. మృతదేహాన్ని కుటుంబీకులు 12 గంటలు ఆలస్యంగా గుర్తించారు. ఈ ప్రమాదానికి సంబంధించి కుటుంబీకులు అందించిన వివరాల ప్రకారం మహదేవపురం గ్రామానికి కల్లూరి గణపతి (29) ఆదివాసి గిరిజన యువకుడు ట్రాక్టర్ డ్రైవర్ పనిచేస్తూ తన అమ్మ లక్ష్మి, తాతయ్య అమ్మమ్మ బుజ్జయ్య చిన్నక్కలను పోషిస్తున్నాడు. లక్ష్మీ నగరం గ్రామానికి చెందిన ఓ ట్రాక్టర్ యజమాని ట్రాక్టర్ కు డ్రైవర్ గా వ్యవహరిస్తున్నాడు. ఈ క్రమంలోనే శుక్రవారం రాత్రి ట్రాక్టర్ పనికి ఇంటి నుండి వెళ్ళాడు శనివారం ఉదయం వరకు ట్రాక్టర్ తో తోలకాలు చేసి చిన్నార్ల గూడెం గ్రామానికి చెందిన తన తోటి ఇద్దరు డ్రైవర్లను శనివారం ఉదయం 8 గంటల సమయంలో తన ద్విచక్ర వాహనంపై చిన్నారుల గూడెం గ్రామానికి వెళ్లి ఇద్దరు డ్రైవర్లను అక్కడ దించి ఇంటికి తిరుగు ప్రయాణం అయ్యాడు. కొంగ వాగు బ్రిడ్జి సమీపంలోకి రాగా బ్రిడ్జి కి ఒక వైపు గతంలోనే కారు ప్రమాదంలో బ్రిడ్జి రైలింగ్ మొత్తం కూలిపోయి ఉండగా గణపతి ద్విచక్ర వాహనంతో ప్రమాదవశాస్తు బ్రిడ్జి కి రైలింగ్ లేని ప్రాంతం నుండి ద్విచక్ర వాహనంతో సహా వాగులోకి పడిపోయాడు. ఈ ప్రమాదాన్ని ఎవరు చూడకపోవడంతో నదిలో చెత్తాచెదారం చెట్లు నీళ్లు ఉండటంతో గణపతి అక్కడక్కడ మృతి చెందినట్లు తెలిపారు. కాగా గణపతి శనివారం ఉదయం ఇంటికి రావాల్సి ఉండగా శనివారం రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు ఆందోళన చెంది గణపతి ఆచూకీ కోసం వెతుకులాట ప్రారంభించారు. ఈ క్రమంలో గణపతితో చనువుగా ఉండే కొంగ వాగు గుంపుకు చెందిన ఓ వ్యక్తి వద్దకు వెళ్లి గణపతి కోసం ఆరా తీయగా తన వద్దకు గణపతి రాలేదని తెలిపాడు. దీంతోపాటు ఉదయం పూట కొంగ వాగు బ్రిడ్జి వద్ద ఏదో శబ్దం వినిపించిందని వారికి తెలిపాడు. దీంతో కుటుంబీకులు బంధువులు శనివారం రాత్రి కొంగ వాగు బ్రిడ్జి ప్రాంతం వద్ద టార్చ్ లైట్లతో వెళ్లి పరిశీలించగా ద్విచక్ర వాహనంతో సహా గణపతి నీట మునిగి వికత విగతజీవిగా ఉన్నాడు. గ్రామస్తులు సహాయంతో గణపతి మృతదేహాన్ని ద్విచక్ర వాహనాన్ని బయటకు తీసిన కుటుంబీకులు ఆదివారం స్వగ్రామం మహాదేవపురంలో అంత్యక్రియలు నిర్వహించారు. గణపతి మృతితో ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగింది. యువకుడైన గణపతి తన కుటుంబాన్ని పోషించడం కోసం యుక్త వయసు వచ్చినప్పటికీ పెళ్లి చేసుకోకుండా తన వ్యక్తిగత సుఖాలను కూడా వదిలి తన తల్లి తన అమ్మమ్మ తాతయ్యల కోసం అహర్నిశలు కృషి చేస్తూ పని చేస్తూ కుటుంబాన్ని గడుపుతున్నాడు. ఈ తరుణంలో గణపతి మృతి ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. తిరిగిరాని లోకాలకు వెళ్లేడని తెలిసిన తల్లి, అమ్మమ్మ తాతయ్యలు కన్నీటి పర్వతమయ్యారు.

**కొంగ వాగు బ్రిడ్జి వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి**

చిన్నార్ల గూడెం మహాదేవపురం గ్రామాల మధ్య గల కొంగ వాగు మలుపు బ్రిడ్జి వద్ద ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆ బ్రిడ్జి వద్ద ప్రమాదమైన మలుపు ఉండడంతో ద్విచక్ర వాహనాలు ఆటోలు కార్లు అనేక సందర్భాలలో ప్రమాదాలకు గురయ్యాయని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. గత అనేక సంవత్సరాల క్రితం అప్పటి అంజుపాక గ్రామపంచాయతీ సర్పంచ్ బొర్రా రాజు ఇదే తరహాలో ద్విచక్ర వాహనంతో బ్రిడ్జి పైనుండి వాగులోకి పడి మృతి చెందాడని, ఇదే క్రమంలో ఒక కారు కూడా బ్రిడ్జి రైలింగ్ ను ఢీ కొట్టి ప్రమాదానికి గురవుతే బ్రిడ్జి కి సంబంధించిన ఒక పక్క రైలింగ్ అంతా పడిపోయిందని న సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు అప్పటి నుండి ఆ రైలింగ్ ని పట్టించుకున్న పాపను పోలేదని వారు వాపోతున్నారు. దీంతోపాటు అనేక సంఘటనలు ఇదే ప్రాంతంలో తరచూ జరుగుతున్నాయని ఈ ప్రమాద మలుపు వద్దకు వాహనాలు వచ్చేలోపు వేగాన్ని తగ్గించేలా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని దీంతోపాటు ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అలాగే బ్రిడ్జికి రెండు వైపులా గోడలను నిర్మించి ప్రమాదాలను నివారించాలని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సమస్యల 'స్వాగతం'?

- నేటి నుండి ప్రారంభం కానున్న బడులు
- అన్ని పాఠశాలలలోనూ సమస్యలే
- పూరి గుడిసెలు, రేకుల షెడ్లలో చదువులు
- పూర్తికాని వంట గదులు..ఆరు బయటే వంటలు
- వేధిస్తున్న మరుగుదొడ్లు, తాగునీటి సమస్య
- ఉపాధ్యాయుల కొరతను అధిగమించేదెలా ?
- ఈ ఏడాదీ తప్పవా... ఈ తిప్పలు ?







**చర్ల, జూన్ 14 (మనం న్యూస్) :** వేసవి సెలవులను ముగించుకొని చదువులకు సిద్ధమవుతున్న చిన్నారులకు సమస్యల స్వాగతం పలుకుతోంది. మండల వ్యాపితంగా గల ప్రభుత్వ పాఠశాలలో అరాకొరా సౌకర్యాల నడుమ ఈ ఏడాది కూడా చదువులను కొనసాగించేందుకు విద్యార్థులు సమాయత్తమవుతున్నారు. మనఊరు – మనబడి, అమ్మ ఆదర్శపాఠశాలల పేరిట ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చించి చేపట్టిన పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో పలు పాఠశాలలో మరుగుదొడ్లు, త్రాగునీటి సమస్య వేదిస్తోంది. మరో వైపు అనేక పాఠశాలల విద్యార్థులు పూరిగుడిసెలు, రేకులషెడ్లలో అరాకొరా సౌకర్యాల నడుమ చదువుబండి లాగిస్తున్నారు. అనేక సమస్యల నడుమ నేటినుండి పాఠశాలలు తెరుచుకోనున్న నేపథ్యంలో "మనం" అందిస్తున్న ప్రత్యేక కథనం.

చర్ల మండల వ్యాపితంగా వివిద యాజమాన్యాల క్రింద 86 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా వీటిలో 3,800 లకు పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీటిలో దాదాపు 90 శాతంకు పైగా పాఠశాలలు సమస్యలతో సతమతమవుతున్నాయి. పాఠశాలలో కనీస మౌళిక వసతులకు కల్పించి అభివృద్ధి పరచేందుకు మనఊరు – మనబడి కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులు ప్రభుత్వం నిదులను విడుదల చేయకపోవడంతో సంబంధిత కాంట్రాక్టర్లు పనులను మద్యలోనే నిలిపివేసారు. ఇలా చర్లలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల, సత్యనారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు వంటివి అనేకం ఉన్నాయి. కొంతమంది ప్రదానోపాద్యాయులు స్కూల్ గ్రాంట్స్ ద్వారా కొన్ని సౌకర్యాలు కల్పించినప్పటికీ ఇంకా పూర్తిస్థాయిలో సమస్యలు తొలగిపోలేదు. ఈ పథకం ద్వారా చేపట్టిన వంట గదుల నిర్మాణాలు నిలిచిపోవడంతో మహిళలు ఆరు బయటే వంటలను కొనసాగిస్తున్నారు. దీంతో ఎండకు వానకు వంట కార్మికులు, విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన తర్వాత అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట చేపట్టిన పనులు సైతం అనేకం పెండింగ్‌లో ఉన్నాయి. కొన్ని పాఠశాలల ప్రదానోపాద్యాయులు బినామీల పేరుతో కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి పనులను మమ అనిపించారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో అనేక పాఠశాలలలో విద్యార్థులు మరుగుదొడ్లు, త్రాగునీటి వసతిలేక అవస్థలు పడుతున్నారు. మండలంలోని అటవీప్రాంత గ్రామాలలో రిజర్వ్ ఫారెస్ట్ పేరుతో అటవీశాఖ పక్కా భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకపోవడంతో అనేక గ్రామాలలోని పాఠశాలలు పూరి గుడిసెలు, రేకుల షెడ్లలో కొనసాగిస్తున్నారు. ఇలా బట్టిగూడెం, బక్కచింతలపాడు, రామచంద్రాపురం, బూరుగుపాడు, కొరకట్ పాడు, కిష్టారంపాడు, లింగాల వంటి పాఠశాలల విద్యార్థులు రేకుల షెడ్లలో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ చదువులను కొనసాగిస్తున్నారు. ఈ పాఠశాలలకు ప్రతి ఏటా వస్తున్న స్కూల్ గ్రాంట్ నిదులు ఎక్కడికి పోతున్నాయే తెలియని పరిస్దితి ఉంది. మరో వైపు పై పాఠశాలలకు తోడు కొండెవాయి, కొయ్యూరు తదితర పాఠశాలలకు ప్రహరిగోడ లేకపోవడంతో విద్యార్దులకు రక్షణ లేకుండా పోయింది. పాఠశాలలను ఉపాద్యాయుల కొరత వేదిస్తోంది. గత ఏడాది డిఎస్సి ద్వారా ఉపాద్యాయ నియామకం చేపట్టినా ఇంకా అనేక పాఠశాలలో ఉపాద్యాయుల కొరత ఇంది. 86 పాఠశాలలో 280 మంది ఉపాద్యాయులు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 220 మందే ఉన్నారు. మిగతా 40 ఉపాద్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. బట్టిగూడెం, ఆంజనేయపురం, మేడివాయి, కొత్తగట్ల, బక్కచింతలపాడు, బూరుగుపాడు వంటి 15 కు పైగా పాఠశాలలో ఇద్దరు ఉపాద్యాయులు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం సింగిల్ టీచర్స్ తోనే ఈ పాఠశాలలు నడుస్తున్నాయి. ఇక్కడి ఉపాద్యాయులు అనారోగ్యం, ఇతర సమస్యలతో సెలవుపై వెల్లిన సందర్భంలో అవి మూతపడే పరిస్దితి నెలకొంది. దేవానగరం పాఠశాల విద్యార్దులు లేరనే సాకుతో మూతపడి రెండేల్లయినప్పటికి నేటి వరకు దానిని పుణ:ప్రారంబించేందుకు విద్యాశాఖ అదికారులు చొరవ చూపలేదు. ఫలితంగా అక్కడి విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెల్లి చదువుకోవాల్సిన దుస్దితి నెలకొంది. ఈ పాఠశాలకు పక్కా భవనం ఉండగా అది నిరుపయోగంగా మారింది. విద్యా సంవత్సం ప్రారంభం అవుతున్నప్పటికి నేటి వరకు పాఠ్యపుస్తకాలు వచ్చాయే తప్ప నోట్ పుస్తకాలు, యూనిఫాంలు రాకపోవడం గమనార్హం. ఇలా అనేక సమస్యల నడుమ ఈ ఏడాది విద్యార్థులు తమ చదువులను కొనసాగించేందుకు సిద్దమవుతున్నారు.

**సమస్యలను అదిగమిస్తాము**

**మండల విద్యాశాఖ అదికారి పివి రమణ**



విద్యా సమస్యలపై మండల విద్యాశాఖ అదికారి పరిటాల వెంకటరమణను వివరణను కోరగా గత ఏడాది అనుభవాలను గమనంలోకి తీసుకుని అదిగమిస్తామని తెలిపారు. ఉపాద్యాయుల కొరత ఉన్న పాఠశాలలకు ఎక్కువ మంది ఉపాద్యాయులు ఉన్న పాఠశాలల నుండి డిప్యటేషన్ పై పంపుతాము. అటవీప్రాంత గ్రామాలలో రేకులషెడ్లలోని పాఠశాలల స్దితిగతులపై ప్రభుత్వానికి నివేదిస్తాము.

## 81 బెటాలియన్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం

**చర్ల, జూన్ 14 (మనం న్యూస్) :** ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా సత్యనారాయణపురం సిఆర్పిఎఫ్ 81 బెటాలియన్ ఆద్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కమాండెంట్ ముఖేష్ కుమార్ సింగ్ ఆద్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 15 మంది జవాన్లు, సిబ్బంది రక్తదానం చేసారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రమాదంలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేసారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న సిబ్బందిని అబినందించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రాజేష్ డోగ్రా, డిప్యూటీ కమాండెంట్ డాక్టర్ మహమ్మద్ ఫైజ్ పాల్గొన్నారు.




మనం



# చర్ల

చర్ల మేజర్ పంచాయతీ - చర్ల మండలం

## రేకులేసారు...

- అంగన్ వాడీ సమస్యకు పరిష్కారం
- "మనం" వార్తా కధనానికి స్పందన




**చర్ల, జూన్ 14 (మనం న్యూస్) :** మండలంలోని బక్కచింతలపాడు ఆదివాసీ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం పైకప్పుకు సిమెంట్ రేకులను వేసారు. గాలివాన బీభత్సానికి అంగన్‌వాడీ కేంద్రం గల పూరిగుడిసె పైకప్పు లేచిపోయి అందులోని సామగ్రి ఎండకు ఎండుతూ వానకు తడుస్తున్న విషయమై శనివారం 'మనం' దిన పత్రికలో "ఎండకు ఎండి..వానకు తడిచి" అనే శీర్షికన వార్తా కధనం ప్రచురితమైన విషయం విదితమే. అంగన్‌వాడీ కేంద్రంలోని 32 మంచి చిన్నారు లు, బాలింతలు, గర్భిణి స్త్రీలు పడుతున్న ఇబ్బం దులను వార్తా కధనంలో కళ్లకు కట్టిన విషయం తెలిసిందే. వార్తా కధనానికి సిడిపివో రేవతి స్పందించారు. ఆమె అదేశాలతో సిబ్బంది గ్రామానికి చేరుకొని సెంటర్ పూరిగుడిసెకు ఉన్న కొద్దిపాటి గడ్డిని పూర్తిగా తొలగించారు. శాశ్వతంగా ఉండేలా దానిపై సిమెంట్ రేకుల ను వేసారు. సెంటర్ చుట్టూ రక్షణగా కర్రలతో కంచెను ఏర్పాటు చేసి టార్పాల్ ను కట్టిం చారు. ఎన్నో సంవత్సరాలుగా పడుతున్న ఇబ్బందులు ఒక్క వార్తతో పరిష్కారం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్పందించిన సిడిపివో రేవతికి కృతజ్ఞతలు తెలియచేసారు.



## మళ్లీ రోడ్డెక్కిన పశువులు

- నడిరోడ్డుపై పశువుల సంచారం
- ఇబ్బందులు పడుతున్న జనం
- గాయాలపాలవుతున్న వాహనదారులు
- మారని పశు యజమానుల తీరు



**చర్ల, జూన్ 14 (మనం న్యూస్) :** మండల కేంద్రంలో ప్రదాన రహదారులపై పశువులు తిష్టవేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. రాత్రి పగలు తేడా లేకుండా 24 గంటలూ ప్రదాన కూడల్లలో నడిరోడ్డుపై సంచరిస్తుండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి సమయంలో వాహనదారులు దగ్గరకు వచ్చే వరకు కనిపించక పోవడంతో ప్రమాదాలు జరిగి అనేక మంది గాయపడుతున్నారు. కొన్నాల్ల క్రితం పంచాయతీ అదికారులు రహదారులపై సంచరించే పశువులను బందెలో పెట్టడంతో యజమానులు తమ పశువులను జాగ్రత్త పరుచుకున్నారు. మళ్లీ గత కొంత కాలంగా రహదారులపై విడిచిపెట్టడం మొదలు పెట్టారు. రద్దీగా ఉండే బస్టాండ్, అంబేద్కర్ సెంటర్, గాంధీ సెంటర్లలో పదుల సంఖ్యలో పశువులు నడిరోడ్డుపై ఉంటుంన్నాయి. వాహనదారులు హారన్లు మ్రోగించినా పక్కకు తప్పుకోకపోవడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతోంది. గతంలో వర్షాకాలంలో ఇటువంటి పరిస్దితి ఉండేది. ఈ ఏడాది ముందు నుండే పశువులను నడిరోడ్డుపై వది లేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా పశు యజమానులకు చలనం కలగడం లేదు. పశువులను సంరక్షించకుండా నిర్లక్ష్యంగా రహదారులపై వదిలి వేస్తున్నారు. 24 గంటలూ పదుల సంఖ్యలో నడిరోడ్డుపై నిలబడి ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. బస్ లు, లారీలు వంటి భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తూ పెద్ద శబ్దంతో హారన్ మోగిస్తున్నా అంగులం కదలడం లేదు. దీంతో వాహదారులు నానా అగచాట్లు పడుతున్నారు. గతంలో పలుమార్లు ఈ విషయమై "మనం"లో వార్తా కధనం ప్రచురించిన సందర్భంలో మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి స్పందించి పశువులను బందెలో పెట్టించారు. వాటిని యజమానులు విడిపించుకొని మళ్లీ తెల్లవారేసరికి రహదారులపై విడిచి పెట్టేవారు. దీంతో విసుగు చెందిన కార్యదర్శి పశువుల విషయం పట్టించుకోవడం మానేసారు. బందెలో ఉంచిన పశువుల సంరక్షణ ఇబ్బందిగా మారటం కూడా పట్టిచుకోక పోవడానికి మరో కారణంగా కనబడుతోంది. అడిగేవారు లేరని భావించిన పశు యజమానులు మరింత తెగించి తమ పశువులను రహదారులపైనే విడిచి పెడుతున్నారు. సర్పంచ్, కార్యదర్శులతో పాటు అన్ని శాఖల అదికారులు స్పందించి పశు యజమానులకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు బందెలో పెట్టిన పశువుకు భారీ మొత్తంలో నగదు చెల్లించి విడిపించుకునేలా చర్యలు చేపడితేనే ఈ పరిస్థితి అదుపులోకి వస్తుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

# అధ్వానంగా డ్రైనేజీ వ్యవస్థ

- ఇళ్లలోకి మురుగు నీరు .. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు
- మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం



**మణుగూరు, జూన్ 14(మనం న్యూస్):** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురం గ్రామం 9వ వార్డులో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సైడ్ డ్రైనేజీలు పలు చోట్ల ధ్వంసమైపోవడం, మరికొన్ని చోట్ల పూర్తిగా ఊడిపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరు రోడ్లపైకి చేరుతోంది.దీంతో రోడ్లు బురదమయంగా మారి నడిచేందుకు, వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందికర పరిస్థితులునెలకొన్నాయి.వర్షాలు కురిసిన సమయంలో సమస్య మరింత తీవ్రంగా మారి ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికే ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు.డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు పెరిగి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై మున్సిపల్ కమిషనర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నా రు.ప్ర జారో గ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ధ్వంసమైన డ్రైనేజీలను మరమ్మతు చేసి, మురుగునీరు రోడ్లపైకి రాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరి స్తున్నారు.

# సమావేశాలు కాదు... సమిష్టి కార్యాచరణ కావాలి..

## - ఆదివాసి హక్కుల కోసం ఐక్య పోరాటానికి పిలుపు..
## - భద్రాద్రి జిల్లా తుడుం దెబ్బ కార్యదర్శి పోలెబోయిన వెంకటనారాయణ




**కరకగూడెం,జూన్ 14(మనం న్యూస్):** ఆదివాసి సమాజ హక్కుల పరిరక్షణ కోసం అన్ని సంఘాలు, ఉద్యమకారులు ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని భద్రాద్రి జిల్లా తుడుం దెబ్బ కార్యదర్శి పోలెబోయిన వెంకటనారాయణ పేర్కొన్నారు.ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆదివాసి సమాజం నేడు కీలకమైన మలుపు వద్ద నిలిచి ఉందన్నారు. రాజ్యాంగ హక్కులు, ఐదవ షెడ్యూల్ పరిరక్షణ, 1/70 చట్టం అమలు, జల-జంగల్-జమీన్ రక్షణ వంటి అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా చర్చలు జరగడం శుభపరిణామమని తెలిపారు.అయితే అనేక సమావేశాలు, చర్చలు జరుగుతున్నప్పటికీ చివరకు ఆదివాసి సమాజానికి ఏమి సాధించబోతున్నామనే అంశంపై ఆత్మపరిశీలన అవసరమని అన్నారు. సంస్థలు, నాయకులు వేరైనా ఆదివాసుల సమస్యలు మాత్రం ఒక్కటేనని పేర్కొన్నారు.భూముల రక్షణ, అటవీ హక్కులు, విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం, స్వయంపాలన హక్కుల సాధన కోసం అందరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత విభేదాలు, సంస్థాగత పోటీలు, రాజకీయ భేదాలను పక్కనపెట్టి ఆదివాసి జాతి ప్రయోజనాల కోసం ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు.నేడు సమాజం నాయకుల నుండి కోరుకుంటున్నది పదవులు కాదు... ఐక్యత. ప్రకటనలు కాదు... కార్యాచరణ" అని వెంకటనారాయణ అన్నారు.పూర్వీకులు అందించిన భూమి, అడవి, సంస్కృతి, అస్తిత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఆదివాసి బాధ్యత అని తెలిపారు. అన్ని ఆదివాసి సంఘాలు, మేధావులు, ఉద్యమకారులు ఒకే వేదికపైకి వచ్చి రాజ్యాంగబద్ధ హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కోరారు.ఆదివాసి హక్కుల పోరాటం ఏ ఒక్కరి సొత్తు కాదు... ఇది మొత్తం ఆదివాసి సమాజం ఉమ్మడి బాధ్యత" అని స్పష్టం చేశారు.

# బదిలీపై వెళ్తున్న హెచ్ఎం సిస్టర్ మహితకు ఘన సన్మానం

- ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో సిస్టర్ సేవలు అమోఘం
- విచారణ గురువు సిద్దెల జేసు ప్రసాద్ ఎస్సిజే

ఆళ్లపల్లి జూన్ 14 (మనం న్యూస్) బదిలీపై వెళ్తున్న శాంతి విద్యానికేత పాఠశాల సిస్టర్ మహితను ఆర్.సి.యం పునీత పౌలు, పేతురు చర్చి తిరు హృదయ్ విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ సిద్దెల ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టు శాలలతో ఘనంగా సన్మానించడం జరిగిందని ఉమ్మడి ఖమ్మం జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని, శాంతి విద్యనికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల హెచ్ఎం గా విధులు నిర్వహిస్తూ ఆర్సియం పునీత పౌలు, పేతురు చర్చిలోని గత రెండేళ్లుగా పాఠశాల విధులతో పాటు, అనేక ఆధ్యాత్మిక, సామాజిక సేవలు చేయడంలో ఆమెకు ఆమె సాటి అని కొనియాడారు. డిఎస్ఎస్ సభను కేరళ రాష్ట్రంలో ప్రారంభించి, కర్ణాటక, కేరళ, ఆంధ్ర, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో 4 ప్రొవెన్షియల్ సభలుగా ఏర్పడ్డాయని, కేరళ రాష్ట్రంలోని డిఎస్ఎస్ ప్రొవెన్షియల్, సిస్టర్ శిల్పా ఆదేశాల మేరకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో ఆళ్లపల్లి మండలంలోని శాంతి విద్య నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాధ్యతలు నిర్వహించినందుకు గతేడాది బదిలీ చేయడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా శాంతి విద్యనికేతన్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యాబుద్ధులను నేర్పిస్తూనే, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులతో సహా ఎంతో సత్సంబంధాలు ఏర్పరచుకొని, గ్రామస్తులు, అధికారులు, ప్రజల మన్ననలను అందుకోవడం సిస్టర్ మహితకే ఘనత దక్కిందన్నారు. ప్రిన్సిపాల్ సిస్టర్ మహిత పేరులోనే మృదుత్వ మల్లెపువ్వు తెల్లని స్వభావం కలిగి ఉందని తేజోమయంగా ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడంలో మహిత సఫలీకృతులయ్యారును. ఈకార్యక్రమంలో డిఎస్ఎస్ సిస్టర్స్ ప్రశాంత,నూతన హెచ్ఎం సిస్టర్ జీవనందా, దామరిస్, జ్యోతిర్మయి యానిమేటర్ ప్రభాకర్, సంఘనాయకులు కరకపల్లి నాగేష్, రాంబాబు, రామ్మూర్తి, కిరణ్, జీవన్, బన్నీ, సృచిల్, నవీన్, జోజి, సులోచన, బొబ్బిలి సౌమ్య, అన్నపూర్ణ, లలిత,జయమ్మ,విజయలక్ష్మి, ప్రశాంతి, అశ్విత, తదితరులు పాల్గొన్నారు.



మనం

పినపాక
మణుగూరు మున్సిపాలిటీ - మణుగూరు మండలం - అశ్వాపురం పినపాక - కరకగూడెం - ఆళ్లపల్లి - గుండాల- బూర్గంపాడు

# డిగ్రీ కాలేజ్ రైల్వే గేట్ రహదారి పనులు వెంటనే పూర్తి చేయాలి

## - సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు



**మణుగూరు, జూన్ 14(మనం న్యూస్):** డిగ్రీ కాలేజ్ దగ్గర నుండి రైల్వే గేట్ వరకు సెంటర్ లైటింగ్‌తో కూడిన ఆధునిక రహదారి నిర్మాణానికి రూ.11 కోట్లు మంజూరు చేసినప్పటికీ, పనులు మధ్యలో నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతిరోజూ విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు స్థానిక ప్రజలు ఈ రహదారిపై ప్రయాణిస్తున్నారని, పనులు అసంపూర్తిగా ఉండటంతో దుమ్ము, గుంతలు మరియు ట్రాఫిక్ సమస్యల కారణంగా నానా అవస్థలు పడుతున్నారని ఆయన తెలిపారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, నిలిచిపో యిన రహదారి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కోట్ల రూపాయల ప్రజాధనంతో చేపట్టిన అభివృద్ధి పనులు ఆలస్యం కావడం బాధాకరమని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సత్రపల్లి సాంబశివరావు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు, కొడిశాల రాములు. మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల వెంకన్న, సున్నం మల్లేష్, దొడ్డి నిర్మల. పల్లప్ నాగేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు రహదారి పనులను త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# తెలంగాణ రైతులకు వ్యవసాయ శాఖ సూచనలు...

## - విత్తనాల ఎంపిక నుంచి పంట సంరక్షణ వరకు జాగ్రత్తలు పాటించాలి: వ్యవసాయ శాఖ అధికారి చటర్జీ



**కరకగూడెం, జూన్ 14(మనం న్యూస్):** వర్షాకాల పంటల సాగులో రైతులు తగిన జాగ్రత్తలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని కరకగూడెం వ్యవసాయ శాఖ అధికారి చటర్జీ సూచించారు. పంటల సాగు, విత్తనాల ఎంపిక, పంటల సంరక్షణపై రైతులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అధికారి చటర్జీ మాట్లాడుతూ, జూన్ 8వ తేదీ తర్వాత మాత్రమే వర్షాధార పంటల విత్తనాలు వేయాలని రైతులకు సూచించారు. నేలలో సరైన తేమ ఉన్న సమయంలో విత్తనాలు వేస్తే మొలక శాతం మెరుగుపడి పంట ఎదుగుదల బాగుంటుందని తెలిపారు.ప్రాంతీయ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, జొన్న, కంది, పెసర, మినుము తదితర పంటలను సాగు చేయాలని సూచించారు. విత్తనాలు విత్తే ముందు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేయాలని, దీని వల్ల తెగుళ్ల ప్రభావం తగ్గి ఆరోగ్యకరమైన మొక్కలు పెరుగుతాయని చెప్పారు.వర్షపాతం తక్కువగా నమోదయ్యే ప్రాంతాల్లో నేలలో తేమను కాపాడుకునే పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు.పంట కోత అనంతరం విత్తనాలను శుభ్రపరిచి పొడి చేసి సురక్షితంగా నిల్వ చేసుకోవాలని సూచించారు.రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ శాఖ అందిస్తున్న సూచనలు పాటించి మంచి దిగుబడులు సాధించాలని ఆయన కోరారు.

# రక్తదాన శిబిరం విజయవంతం

అశ్వాపురం, జూన్ 14 (మనం న్యూస్) : ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా భద్రాచలం ఏరియా హాస్పిటల్ సహకారంతో గౌతమీనగర్ లోని భారజల కర్మాగార హాస్పిటల్ లో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. దాతలుఆపదలో ఉన్న వారికి సహాయపడే ఉద్దేశ్యంతో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వివిధ వర్గాలకు చెందిన 85 మంది ఈ గొప్ప కార్యక్రమం కోసం ముందుకు వచ్చి రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు.రక్తదానంపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు భారజల కర్మాగార సీజీఎం జి. శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎంలు జగన్నాథ్ శర్మ, శ్రీ ఓజా, సిపిఓ లక్ష్మీదేవి, డాక్టర్ మనీష్ శ్రీవాస్తవ, డాక్టర్ జయంతి శ్రీవాస్తవ, జ్యోతి రెడ్డి, రమేష్, కె. సోమయ్య, అజయ్ కుమార్, మెర్సీ, శిల్ప,భద్రాచలం ఏరియా హాస్పిటల్ నుండి డాక్టర్ సుప్రియ, చంద్రశేఖర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణాలను కాపాడండి

**సిఆర్పిఎఫ్ కమాండెంట్ రాజీవ్ కుమార్**

**18 యూనిట్ల రక్తదానం చేసిన సిబ్బంది**






**చర్ల, జూన్ 14 (మనం న్యూస్) :** ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని కలివేరు గ్రామంలోని సిఆర్పిఎఫ్ 151 బెటాలియన్ కమాండెంట్ రాజీవ్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా కలివేరు క్యాంప్ వైద్యశాలలో అదికారులు, సిబ్బంది 18 యూనిట్ల రక్తదానం చేసారు. సిఆర్పిఎఫ్ సీనియర్ మెడికల్ అదికారి కింతాలి సౌమ్య, అసిస్టెంట్ కమాండెంట్ అశుతోష్ సారంగి, అసిస్టెంట్ కమాండెంట్ శుభం కుమార్ మహోరియాల ఆద్వర్యంలో సిబ్బంది రక్తదానం చేసారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ రక్తదానం చేయడం గొప్పవిషయమని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో మరొకరి ప్రాణం నిలుపుతుందని, ప్రతి పౌరుడు సామాజిక బాద్యతగా రక్తదానంలో పాల్గొనాలని కోరారు. జవాన్లు సామాజిక సేవా స్పూర్తితో ముందుకు వచ్చి రక్తాన్ని ఇవ్వడం అబినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో భద్రాచలం ఏరియా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో టెంపో డ్రైవర్ మృతి



**అశ్వాపురం, జూన్ 14 (మనం న్యూస్) :** మండల పరిధిలోని బిజీ కొత్తూరు స్టేజి వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో టెంపో డ్రైవర్ మల్లెల సత్యసాయి (27) మృతి చెందాడు. మృతుడి భార్య మల్లెల స్వర్ణముఖి తెలిపిన వివరాల ప్రకారం భద్రాచలంకు చెందిన సత్యసాయి టెంపో డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తున్నాడు. డ్రైవర్ వృత్తి నిర్వహణలో భాగంగా శనివారం రాత్రి కిరాయికి వెళ్తుండగా బిజీ కొత్తూరు స్టేజి సమీపంలో టెంపో లో డీజిల్ అయిపోవడంతో, వాహనాన్ని రోడ్డు పక్కకు ఆపి , వాహనం దిగి ఫోన్ లో మాట్లాడుతుండగా, అతివేగంగా వచ్చిన మోటార్ సైకిల్ టీజీ 28 ఎ 5771 రాయల్ ఎన్ ఫీల్డ్ బుల్లెట్ ఢీకొనడంతో సత్యసాయికి తీవ్ర గాయాలు కాగా ,క్షతగాత్రున్ని గుర్తించిన భద్రాచలం కు చెందిన భాష్యం వెంకటరమణ సత్యసాయిని భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని తన ఫిర్యాదులో పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు మోటార్ సైకిల్ నడిపిన వ్యక్తి జానంపేటకు చెందిన కోసూరి సుభాష్ గా గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చర్ల, జూన్ 14 (మనం న్యూస్) :** చర్ల 11 కెవీ విద్యుత్ లైన్ లో ట్రీ కటింగ్ పనులు చేస్తున్నందున సోమవారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు చర్లలోని పాత పెట్రోల్ బంక్ ఏరియా నుండి బస్టాండ్ ఏరియా, జూనియర్ కాలేజీ రోడ్, పాత చర్ల, అంబేద్కర్ నగర్, గణేష్ నగర్, విజయ కాలనీ ఏరియాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వెంకటేశ్వరరావు తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించవలదిందిగా ఆయన కోరారు.



# ఆదివాసి గిరిజనుల జీవితాల్లో ఇప్ప చెట్టుకి ప్రత్యేక స్థానం

**- ఇప్ప కాయల సేకరణలో ఆదివాసీ గిరిజనులు.**

**- పూర్వీకుల నుండి ఇప్పటివరకు ఆదివాసీలకు ఇప్పనూనె వంటనూనె**

**- ఇప్పనూనె వంటకాలతో ఆదివాసి గిరిజనులలో ఏ ఒక్కరికి పెరగని కొలెస్ట్రాల్**







**దుమ్ముగూడెం జూన్ 14 (మనం న్యూస్ ):** అడవిలో చెట్లు కోసం ప్రస్తావిస్తే ప్రధానంగా ఖరీదైన విలువైన టేకు చెట్టు ఎర్రచందనం తదితర చెట్ల కోసం ప్రస్తావిస్తూ ఉంటాం. మైదాన ప్రాంతంలో పట్టణాలలో నగరాలలో ఉండే ప్రజలు టేకు చెట్టుని విలువైనదిగా భావిస్తుంటారు కానీ ఆదివాసి గిరిజనులకు అడవిలో చెట్లు అంటే వారి దృష్టిలో టేకు చెట్టు అంత విలువైనది ఏమీ కాదు ఆదివాసీల జీవితాలలో ఇప్ప చెట్టుకి మాత్రం ప్రత్యేక స్థానమే ఉంది. అడవిలో జీవించే ఆదివాసీలు అడవిలో లభించే తునికి పళ్ళు ఉసిరికాయలు, పాలపళ్లు, రేగుపల్లు ఇలా అనేక రకాల పళ్ళు సేకరించి తింటూ ఉంటారు. కానీ వీటన్నిటికీ మించి ఇప్పచెట్టు నుండి లభించేది మాత్రం ఆదివాసీలకు వెలకట్టలేని ఓ సంపద. అడవిలో ఇతర జాతుల చెట్లు ఏడాదికి ఒకసారే ఫలసాయం అందిస్తే కాని ఇప్ప చెట్టు మాత్రం ఇప్పపువ్వు రూపంలో, ఇప్ప కాయల రూపంలో ఏడాదికి రెండుసార్లు ఆదాయాన్ని ఇస్తుంది.

**ఇప్పపువ్వు రూపంలో మొదటి ఆదాయం**

సంవత్సరములో జనవరి ఫిబ్రవరి నెలలో చలి బాగా పడుతున్న సమయంలో ఇప్ప చెట్లు ఇప్పపువ్వును రాలుస్తాయి అడవుల సమీపంలో ఉన్న ఆదివాసి గిరిజనులు ఈ ఇప్ప పువ్వు సేకరణ కోసం కుటుంబ సమేతంగా తెల్లవారుజామునే తమ పొలాల వద్ద ఉన్న చెట్ల వద్దకు అడవులలో ఉన్న చెట్ల వద్దకు వెళ్లి ఇప్ప పువ్వును సేకరించి ఇంటికి తీసుకువచ్చి ఇప్పపువ్వును ఆరబెట్టి ఎండబెట్టి పూర్తిగా ఎండే క కొందరు తాము సొంతంగా ఇప్ప సారాయి తయారీకి దాచుకుంటారు కొందరు వ్యాపారస్తులకు అమ్ముకుంటారు ఇలా ఇప్ప చెట్టు వల్ల సంవత్సరంలో మొదటిసారి కొంత ఆదాయం వస్తుంది.

**ఇప్పకాయల రూపంలో రెండవ ఆదాయం**

మే, జూన్ నెలలో ఇప్ప చెట్లకు ఇప్ప కాయలు తయారై పండుగా మారి నేల రాలుతుంటాయి. వీటిని ఆదివాసి గిరిజనులు ఇంటిల్లిపాది పశువుల కన్నా ముందే ఉదయాన్నే చెట్ల వద్దకు వెళ్లి ఇప్ప గింజలను సేకరిస్తారు. అలా సేకరించిన గింజలను పరుపుగా ఉన్న పెద్ద రాయిపై ఇప్పి గింజలను వేసి మరో పెద్ద రాయితో వాటిని నలిపితే ఇప్పగింజలపై ఉన్న తొక్క తొలగిపోతుంది ఆ ఇప్ప బద్దలను పూర్తిగా ఆరబెట్టి సమీపంలో ఉన్న గానుగ మిల్లుల వద్దకు తరలించి నూనె ఆడిపించి ఇంటికి తీసుకువచ్చి సంవత్సరం పాటు అదే నూనెను ఇంట్లో వంటకాలకు ఇతర అవసరాలకు ఆదివాసి గిరిజనులు వాడుతారు. సహజంగా బయట మార్కెట్లో దొరికే నువ్వుల నూనె, సన్ ఫ్లవర్ నూనె, కాటన్ నూనె తదితర నూనెల వలె కాకుండా చిక్కగా కొద్దిగా చేదుగా కూడా ఉంటుంది అయినప్పటికీ ఆదివాసి గిరిజనులకు ఈ నూనెతో చేసిన వంటకాలు తినడం అలవాటుగా మారింది. బయట ప్రపంచంలో కొన్ని నూనెల వలన మనుషులలో కొలెస్ట్రాల్ బాగా పెరిగిపోతున్న విషయం మనందరికీ తెలిసిన విషయమే. కానీ ఆదివాసీలు ఇప్పనూనెతో వంటకాలు చేసుకొని తినడం వలన ఏ ఒక్కరికి స్థూలకాయం గాని కొలెస్ట్రాల్ బాగా పెరిగి మనసులు భారీ కాయంతో వున్న దృశ్యాలు ఎక్కడ గిరిజనుల్లో కనపడవు. గిరిజనులు ఇప్పగింజలు సేకరించి నూనె ఆడిపించిన వాటిలో ఎటువంటి కల్తి ఉండదు వందకు వంద శాతం నూనె అసలైనదిగా ఉంటుంది. అయితే ఇప్పుడిప్పుడే ఆదివాసి గిరిజన ప్రాంతాలలో కూడా వ్యాపారులు చొరబడి ఆదివాసి గిరిజనులకు మాయమాటలు చెప్పి తక్కువ ధరలకే ఈ ఇప్ప బద్ధలను కొనుగోలు చేసి బయటకు తరలిస్తూ అధిక లాభాలు గడిస్తున్న పరిస్థితి కూడా కొనసాగుతుంది. ఒకప్పుడు తాము సేకరించిన ఇప్పబద్ధలతో తయారు చేసిన నూనెను ఆదివాసి గిరిజనలు తమ ఇండ్లలో వంటకాలకు ఉపయోగిస్తూ ఉండగా వ్యాపారస్తులు ఇప్పబద్దలను తీసుకుంటూ దానికి బదులుగా బయట దొరికే కల్తీ నూనెలను ఆదివాసి గిరిజనులకు అంటగడుతున్నారు. ఈ విధంగా



గిరిజన గూడాలలో కూడా ఇప్పనూని స్థానంలో కల్తీ నూనెలు గ్రామాలకు చేరుతున్నాయి.

**ఇప్ప చెట్టు ఆదివాసులకు దైవంతో సమానం**

తల్లి పాలు తాగి తల్లి రొమ్ములు గుద్దె ప్రస్తుత కల్తీ ప్రపంచంలో ఆదివాసి గిరిజనులు మాత్రం తమకు నీడనిచ్చి తల్లిలా సంవత్సరానికి రెండు సార్లు ఆదాయనిస్తున్న ఇప్ప చెట్లను మాత్రం దైవంగానే భావిస్తారు. అడవిలో అనేక అనేక రకాలు చెట్లు ఉన్నప్పటికీ వారి అవసరాన్ని బట్టి మిగతా చెట్లను నరుకుతారు కానీ ఇప్ప చెట్టును మాత్రం అసలు నరకరు ఇప్ప చెట్లను నరికి చంపకపోగా వాటిని రక్షించడానికి అనేక రకాల చర్యలు కూడా చేపడతారు . ఇప్ప చెట్టు మొక్క కనిపించిందశీటే చాలు ఆ మొక్కకు రక్షణ కంచ కట్టి పెద్ద వృక్షంగా ఎదిగేదాకా ఆ ఇప్ప చెట్లను కాపాడుకుంటారు. అది ఆదివాసీలకు ఇప్ప చెట్లపై ఉన్న విశ్వాసం నమ్మకం మమకారం.

**పోడు పొలాలలో ఇప్ప చెట్లను నరకరు**

పోడు వ్యవసాయం అంటేనే గ్రామానికి సమీపంలో ఉన్న అడవిని నరికి భూమిని శుభ్రం చేసి వ్యవసాయం చేయడం. అడవికి కాస్త దూరంగా ఉన్న గ్రామాల ఆదివాసి గిరిజనులు మాత్రం తాము నరికిన పోడు పొలాలలో అన్ని చెట్లతో పాటు ఇప్ప చెట్లను కూడా నరికి తమ పొలంలో ఒక చెట్టు కూడా లేకుండా చేసి వ్యవసాయం చేస్తారు. కానీ అడవికి దగ్గరగా ఉన్న, అడవిలో గ్రామాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్న వలస ఆదివాసి గిరిజనులు మాత్రం ఇప్ప చెట్లను తమ దైవంగా భావిస్తారు. అందుకే వలస ఆదివాసీలు వందల ఎకరాలు పోడు నరికిన తమ భూములలో ఇప్ప చెట్లను మాత్రం నరకరు తమ పొలంలో ఎన్ని ఇప్ప చెట్లు ఉన్నా ఆ చెట్లు ఉండడం వల్ల ఇతర పంటలు సరిగ్గా పండగ పోయిన ఆ వలస ఆదివాసి గ్రామాల గిరిజనులు మాత్రం ఏమాత్రం బాధపడరు. ఇప్ప చెట్టుకే ప్రథమ ప్రాధాన్యత ఇస్తారు. అందుకే వలస ఆదివాసి గ్రామాలలో పోడు భూములలో వందలాది వేలాది ఇప్ప చెట్లు ఇప్పటికీ దర్శనమిస్తున్నాయి. మేము మనుషులను నమ్మం అడవిని అందులో ఇప్ప చెట్లను నమ్మి దైవంగా భావిస్తాం అందుకే ఏ ఒక్క ఇప్ప చెట్టును కూడా మేము నరకం, చంపము అంటారు ఆదివాసి గిరిజనులు.

**ప్రభుత్వం ప్రాచుర్యం కల్పిస్తే ఇప్పనూనెకు మార్కెట్లో డిమాండ్ పెరుగుతుంది**



ఇప్ప గింజల నూనె అంటే అది కోయ వారి నూనె ఆదివాసి గిరిజనుల నూనె అన్న చులకన భావం ఇప్పటికీ ప్రస్తుత సమాజంలో ఉంది అంటే అతిశయోక్తి కాదు. ఆదివాసి గిరిజనులు తాము చేసిన వ్యవసాయం తర్వాత రెండవ అతి ప్రాముఖ్యత కలిగిన పని ఉంది అంటే ఇప్పపువ్వు సేకరించడం, ఇప్ప గింజలు సేకరించడమే ఆదివాసి గిరిజనులకు కాస్తో కూస్తో ఆదాయాన్ని తెచ్చిపెట్టే ఈ రెండింటిని బయట ప్రపంచానికి తెలిసేలా ప్రాచుర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ఇప్పటికే ఇప్పపువ్వుతో చేసిన తినుబండరాలను భద్రాచలం ఐటిడిఏ అధికారుల కృషితో పబ్లిక్ మార్కెట్లో అక్కడక్కడ అమ్మకాలు జరుపుతున్నారు. ఇప్ప పువ్వుతో తయారుచేసిన తినుబండరాల కోసం దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసించిన సంగతి కూడా మనకు తెలిసింది. అయితే ఇప్ప గింజలతో తయారు చేసే నూనె ఇటు ఆరోగ్యపరంగా ఎంతో సురక్షితమైనది, శ్రేష్టమైనది కూడా దీనికి కూడా కొంత మెరుగులు దిద్ది కేవలం ఆదివాసీలే కాక సాధారణ ప్రజలందరూ కూడా ఈ నూనెను వాడే విధంగా ప్రభుత్వం ప్రాచుర్యం కల్పిస్తే ఆదివాసి గిరిజనుల పడ్డ కష్టానికి తగ్గ ఫలితం వారికి అందుతుంది.